POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)


సంపుటి 2

సంచిక 1-2

# బదర్

వార పత్రిక

The Weekly BADAR Qadian

TELUGU

వార్షిక చందా 300/-రూ॥

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

5-12 జనవరి2017, 6-13 రబి ఉస్సాని 1438 హి.ఖ,5-12 సులహ్ 1396, హి.శ,


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్ హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించ గలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచు సహాయ, సహకారాము అందించుగాక! *(ఆమీన్)*

قَالَ رَسُوۡلُ اللّٰہِ صَلَّی اللّٰہُ عَلَیۡہِ وَسَلَّمَ اِنَّ اللّٰہَ یَبۡعَثُ لِھٰذِہِ الۡاُمَّۃِ عَلٰی رَاۡسِ کُلِّ مِائَۃِ سَنَۃٍ مَنۡ یُّجَدِّدُ لَھَا دِیۡنَھَا

**ఇదే మసీహ్ మౌవూద్ కాలమని నిర్ధారించుటకు ఈ విపత్తులే గట్టి నిదర్శనములు.**

**నేను ఒక్కడినే ఈ శతాబ్దపు ప్రారంభములో వాగ్దానము చేసాను.**

**నేను ఒక్కడినే క్రైస్తవులను, ఇతర ధర్మాల వారిని దైవ చిహ్నాలతో దోషులుగా ప్రపంచము ముందు నిలబెట్టాను. నేను చేసిన వాగ్దానాలకు భిన్నముగా మరొకరు పూర్తి నిబంధనలతో వాగ్దానములు చేసి తన నిజాయితిని నిరూపించుకోనంత వరకు చివరి కాలంలో మసీహ్ మౌవూద్ రూపంలో అవతరించే సంస్కర్తను నేనే.**

**(ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం)**

మొదటి చిహ్నాము: قَالَ رَسُوۡلُ اللّٰہِ صَلَّی اللّٰہُ عَلَیۡہِ وَسَلَّمَ اِنَّ اللّٰہَ یَبۡعَثُ لِھٰذِہِ الۡاُمَّۃِ عَلٰی رَاۡسِ کُلِّ مِائَۃِ سَنَۃٍ مَنۡ یُّجَدِّدُ لَھَا دِیۡنَھَا. (అబూదావూద్)

అనగా అల్లాహ్ తాలా ప్రతి శతాబ్ధము ప్రారంభములో ఒక సంస్కర్తను ఈ సమాజం కోసం అవతరింప జేయును. ఆ సంస్కర్త ఆ సమాజం వారి కోసం వారి ధర్మాన్ని పునరుద్ధరించును. కాని ఈ శతాబ్ధము ప్రారంభమై 24 సంవత్సరములు గడిచినవి. హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి వాక్యము అసత్యము కాదు. ఒకవేళ ఈ హదీసు సత్యమైనదే అయినచో గత 12 శాతాబ్ధాలలో అవతరించిన సంస్కర్తలన నామములు తెలుపమని ప్రశ్నించినచో అందుకు సమాధానం ఏమిటనగా, ఈ హదీసు ఈ సమాజపు పండితుల దృష్టిలో చాలా కాలంగా విశ్వాసవంతమైన హదీసుగానే కొనసాగుతూ వస్తున్నది. ఒకవేళ నేడు నేను వాగ్దానము చేసిన పిదప ఈ హదీసును అనుమానిస్తూ ప్రక్కకు పెట్టుచున్నచో కొందరు పేరుగాంచిన హదీసు విధ్వాంసులు తమ తమ కాలాను కూలంగా తమను తాము సంస్కర్తగా ప్రకటించుకోవడం, మరి కొందరు ఏకంగా కొందరిని సంస్కర్తగా నిలబెట్టుటకు ప్రయత్నించినది సత్యం కాదా?. ఒకవేళ ఈ హదీసు సత్యవంతమైనది కానిచో మరి ఆ పండితులందరు న్యాసమును పాటించలేదు కదా!. అంతేగాకా సంస్కర్తలందరి పేర్లను గుర్తు పెట్టుకోవడం నా బాధ్యత కాదు కదా!. ఈ విధమైన వివేకం కేవలం అల్లాహ్ తాలాకే ప్రత్యేకమైనది. మేము సర్వజ్ఞానులమని ఎక్కడ వాగ్దానం చేయలేదు. కాని దేవుడు అనుమతించినంత వరకు నేను వాగ్దానములు చేసాను. ఇదియే గాకా ఈ సమాజంలో అధికులు ప్రపంచములోని నలుమూలలలో విస్తరించినారు. దేవుడు అందుకే ఒక శతాబ్ధము ఒక ప్రాంతములో సంస్కర్తను అవతరింప జేయగా మరో శతాబ్ధములో మరో ప్రాంతములో అవతరింపజేసెను. దేవుని కార్యములను గూర్చి ఎవరికి పూర్తి జ్ఞానం ఉండును. ఎవరి అతని రహస్యములను గూర్చి తెలుసుకోగలరు. వీటినన్నింటిని వీడుము. హజ్రత్ ఆధమ్ అలైహిస్సలం నుండి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకు ప్రతి జాతిలో ఎంత మంది అవతార పురుషులు అవతరించారో వివరముగా తెలుపుము. ఒకవేళ నీవు తెల్పినచో నేను కూడ సంస్కర్తల పేర్లను వివరించెదను. వాస్తవము ఏమిటనగా ఒక విషయంను గూర్చి మనకు తెలియనంత మాత్రమునే ఆ వస్తువు లేదని వాదించుట సబబు కాదు. అంతేగాకా ఈ సమాజపు చివరి సంస్కర్త మసీహ్ మౌవూద్ నామముతో చివరి కాలంలోనే అవతరించుననే అభిమతం కూడ ఈ సమాజ ప్రియులలో గలదు. ఇప్పడు పరిశీలించ దగిన విషయం ఏమిటనగా ఇది చివరి కాలమా? కాదా?. యూదులు, క్రైస్తవులు ఇదే చివరి కాలమని విశ్వసించుచున్నారు. కావలసినచో మీరు వారిని అడిగి తెలుసుకొనుము. ప్లేగ్ వ్యాది వ్యాపిస్తున్నది, భూకంపాలు వస్తున్నాయి, ప్రతి విపత్తు వినాశనంను సృష్టిస్తున్నది. అయినా కూడ ఇది చివరి కాలం కాదా?. ఇస్లాం సజ్జనులు కూడ దీనినే చివరి కాలంగా పరిగణించ సాగిరి. 14 శతాబ్ధము నుండి కూడ 23 సంవత్సరములు గడిచిపోయినవి. ఇదే మసీహ్ మౌవూద్ కాలమని నిర్ధారించుటకు ఈ విపత్తులే గట్టి నిదర్శనములు. నేను ఒక్కడినే ఈ శతాబ్దపు ప్రారంభములో వాగ్దానము చేసాను. అంతేగాకా నేను వాగ్దానము చేసి కూడ సుమారు 25 సంవత్సరాలు గడిచినవి. అయిన కూడ నేను ఇప్పటి వరకు జీవించే యున్నాను. నేను ఒక్కడినే క్రైస్తవులను, ఇతర ధర్మాల వారిని దైవ చిహ్నాలతో దోషులుగా ప్రపంచము ముందు నిలబెట్టాను. నేను చేసిన వాగ్దానాలకు భిన్నముగా మరొకరు పూర్తి నిబంధనలతో వాగ్దానములు చేసి తన నిజాయితిని నిరూపించుకోనంత వరకు చివరి కాలంలో మసీహ్ మౌవూద్ రూపంలో అవతరించే సంస్కర్తను నేనే. అల్లాహ్ తాలా కాల చక్రములో ఒకే విధానాన్ని నిర్ణయించెను. ఒక మసీహ్ శరీరమును శిలువ చీల్చి గాయ పర్చగా, చివరి కాలంలో వచ్చు మరొక మసీహ్ వారు ఏకముగా శిలువలనే విరగొట్టును. అనగా దైవ నిదర్శనముల ద్వారా పాప విముక్తికి రక్తం చిందించు సిద్ధాంతమును ఈ ప్రపంచము నుండే అంతరింప జేయును.

(హఖీ ఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 200-202)

☆☆☆☆☆
☆☆☆

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి ఆఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

కొన్ని రోజుల క్రితం వరకు నేను కెనడాలో పర్యటించిన విషయం మీ అందరికి తెలిసినదే. సుమారు ఆరు వారాల పాటు నేను అక్కడ పర్యటించాను. అల్లాహ్ తాలా కృపానుసారము జమాఅత్ కార్యక్రమములే కాకుండ జమాఅతేతర కార్యక్రమములు కూడ ఎన్నో విధాలుగా విజయవంతమైనవి.

అల్లాహ్ తాలా కృపానుసారం ప్రపంచములో గల ఇతర జమాఅత్‌ల వలె కెనడా జమాఅత్ కూడ స్వచ్ఛత, విధేయతలో అభివృద్ధి చెందుచున్నారు. యువతీ, యువకులు జమాఅత్ కార్యక్రమములో స్వచ్ఛందముగా సేవలందించాలనే స్ఫూర్తిని కల్గి యుండిరి. ఈ స్ఫూర్తిలో వారు రోజు రోజుకు వృద్ధి చెందుతున్నారు. ప్రెస్& మీడియాలో నవ యువకులు తమ ప్రతిభను చాటుతూ జమాఅత్ నామమును విస్తరింపజేయుటకు చాలా వరకు కృషి చేసినారు. వారి కృషి అల్లాహ్ తాలా ప్రతిఫలం ను కూడ వారికి అందించెను

అల్లాహ్ తాలా కృపానుసారం కెనడాలో మూడు కొత్త మస్జిద్‌లను నిర్మించడం జరిగినది. అందులో రెండింటి ప్రారంభోత్సవంలో వివిధ వర్గాలకు చెందిన అనేకులను అహ్వానించడమైనది. ఆ దేశ పార్లమెంట్‌లో కూడ ఒక కార్యక్రమమును ఏర్పాటు చేయడమైనది. అదే విధముగా యార్క్ యూనివర్సిటిలో ప్రసంగించాను, టొరాంటోలో, కెల్‌గిరిలో శాంతి సదుస్సులను ఏర్పాటు చేయడమైనది. కెలగిరి శాంతి సదస్సులో ముస్లిమేతరులకు ఇస్లాం బోధనలను గూర్చి వివరించాను. దైవానుగ్రహం వలన అన్ని చోట్ల ఇస్లాం సుందరమైన బోధనలను అందరు ఆహ్వానించారు.

కెనడా పర్యటనలో సాముహిక మీడియ ప్రసారాలు కొనసాగాయి. ఈ ప్రసారాలలో 32 టి.వి. చానల్స్ 5 వివిధ భాషలలో కార్యక్రమాలను ప్రసారం చేసాయి. వాటి ద్వారా 4 కోట్ల మంది వరకు ఇస్లాం మరియు అహ్మదియ్య సందేశం చేరవేయడం జరిగినది. అయా భాషలలో అనేక రేడియో స్టేషన్‌ల ద్వారా 30కి పైగా వార్తలు ప్రసారం అయినాయి. ఈ వార్తల వలన 8 లక్షల మందికి జమాఅత్ సందేశం అందినది.

మొత్తానికి 227 వార్త పత్రికలు 12 భాషలలో జమాఅత్ కార్యక్రమాలను, నా పర్యటణలను గూర్చి , నా ఇంటర్వ్యూలను గూర్చి ప్రచురించాయి. వీటి ద్వారా 48 లక్షల మంది వరకు జమాఅత్ సందేశం చేరవేయడం జరిగినది.

ఇది కేవలం అల్లాహ్ తాలా కృపవలనే సాధ్యమైనది. ఈ కృపానుసారమును గౌరవించవలెను. దీనిని కాపాడుకోవలెను. ప్రత్యేకించి కెనడా అహ్మదీయులు ఈ అంశం వైపు శ్రద్ధను చూపవలెను. ఫలితముగా అల్లాహ్ తాలా అనుగ్ర హములను అధికముగా పొందవచ్చును. ఇస్లాం మరియు అహ్మదియ్య సందేశం ఇతరులకు చేరునట్లు మన కార్యములను ఎంచుకోవలెను. ఏకేశ్వరోపాసానను ప్రపంచములో వ్యాపింప జేయు సంకల్పం మనలో ఉండాలి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జెండాను ప్రపంచములో ఎగరవేయు సంకల్పమును మనము కల్గి యుండాలి. ఈ సంకల్పము ఉన్నప్పడే మన అన్ని కార్యములలో అల్లాహ్ తాలా శుభములను అందించును. అల్లాహ్ తాలా మనందరికి ఈ భాగ్యమును కల్పించు గాకా! (ఆమీన్)

**సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్**
**క్రీ.శ. 18 నవంబర్ 2016 ( 18 నభువ్వత్ 1395 హి.ష) తేదీన లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ۔

صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ ۔

కొన్ని రోజుల క్రితం వరకు నేను కెనడాలో పర్యటించిన విషయం మీ అందరికి తెలిసినదే. సుమారు ఆరు వారాల పాటు నేను అక్కడ పర్యటించాను. అల్లాహ్ తాలా కృపానుసారము జమాఅత్ కార్యక్రమములే కాకుండ జమాఅతేతర కార్యక్రమములు కూడ ఎన్నో విధాలుగా విజయవంతమైనవి. కెనడా వార్షిక బహిరంగ సభను గూర్చి గల ప్రజల అభిప్రాయములను, దైవానుగ్రహములను, నిర్వాహణకు చెందిన విషయాలన్నింటిని నేను జల్సా తదుపరి జుమాలోనే కృతజ్ఞతలు తెల్పినాను. కావున ఆ తదుపరి విషయాలను గూర్చి నేడు మీముందు నేను ప్రస్తావించెదను.

అల్లాహ్ తాలా కృపానుసారం ప్రపంచములో గల ఇతర జమాఅత్‌ల వలె కెనడా జమాఅత్ కూడ స్వచ్ఛత, విధేయతలో అభివృద్ధి చెందుచున్నారు. యువతీ, యువకులు జమాఅత్ కార్యక్రమములో స్వచ్ఛందముగా సేవలందించాలనే స్ఫూర్తిని కల్గి యుండిరి. ఈ స్ఫూర్తిలో వారు రోజు రోజుకు వృద్ధి చెందుతున్నారు. ప్రెస్& మీడియాలో నవ యువకులు తమ ప్రతిభను చాటుతూ జమాఅత్ నామమును విస్తరింపజేయుటకు చాలా వరకు కృషి చేసినారు. వారి కృషి అల్లాహ్ తాలా ప్రతిఫలం ను కూడ వారికి అందించెను రాజకీయ నాయకులతో, ప్రభుత్వ అధికారులతో ముందునుండే సత్సంబందాలు ఉన్నప్పటికీ వాటిని మరింత మెరుగు పర్చుటకు కృషి చేసినారు. ఈ సంవత్సరము మీడియా నిర్వహణలో ప్రత్యేక మార్పును సృష్టించినారు. వాస్తవానికి ఇది పూర్తిగా దైవానుగ్రహముతో సహకారమయ్యెను వీరు కేవలం ప్రయత్నించారు, కాని అల్లాహ్ తాలా వారి ప్రయత్నానికి ఎన్నో రెట్లు అధిక ప్రతిఫలమును అందించెను. ఈ నిర్వాహక బాధ్యతలు చేపట్టిన వారే తమ ఊహకందని విధముగా స్పందన వచ్చినట్లు అంగీకరించిరి. సాధారణముగా జమాఅత్ పేరు, ఇస్లాం పేరు ఇతరులకు పరిచయం చేయడంకోసం ఏదేని జమాఅత్ వార్త పత్రికలో వచ్చినచో బాగుండునని భావించేవారు. కాని పత్రికల వారు ఎన్నో కథలు పడేవారు. ఈ సంవత్సరము మాత్రము పత్రిక వారి అంచనాలకు భిన్నముగా పరిస్థితులు తల క్రిందులైనవి. మేము జమాఅత్ అహ్మదియ్య ఖలీఫా గారిని ఇంటర్వ్యూ చేయాలని వారితో చర్చించాలి, అందుకు మాకు అవకాశంను కల్పించాలని వారు మన నిర్వాహకుల చుట్టు ప్రదక్షిణలు చేసేవారు. కాని సమయం తక్కువ ఉన్నందున సాధ్యమైనంత వరకు ఇంటర్వ్యూలను ఇచ్చాను, మిగిలిన వారికి మరోసారి అవకాశం కల్పించెదమని తిరిగి పంపడం జరిగినది. అవకాశం లభించని పాత్రికేయులతో జమాఅత్ ప్రెస్ సభ్యులు సంబంధాలు కొనసాగించాలి. అందుకు వారిని మర్యాద పూర్వకంగా కలసి వారికి నా బాధ్యతల గూర్చి వివరించండి. అప్పడే రాబోవు కాలంలో వారు మనకు సహకరించుటకు సిద్ధముగా ఉందురు.

మొత్తానికి కెనడా జమాఅత్ నిర్వహించిన అనేక కార్యక్రమాలను గూర్చి మీముందు సంక్షిప్తముగా ప్రస్తావించెదను.

అల్లాహ్ తాలా కృపానుసారం కెనడాలో మూడు కొత్త మస్జిద్‌లను నిర్మించడం జరిగినది. అందులో రెండింటి ప్రారంభోత్సవంలో వివిధ వర్గాలకు చెందిన అనేకులను అహ్వానించడమైనది. ఆ దేశ పార్లమెంట్‌లో కూడ ఒక కార్యక్రమమును ఏర్పాటు చేయడమైనది. అదే విధముగా యార్క్ యూనివర్సిటిలో ప్రసంగించాను, టొరాంటోలో, కెల్‌గిరిలో శాంతి సదుస్సులను ఏర్పాటు చేయడమైనది. కెలగిరి శాంతి సదస్సులో ముస్లిమేతరులకు ఇస్లాం బోధనలను గూర్చి వివరించాను. దైవానుగ్రహం వలన అన్ని చోట్ల ఇస్లాం సుందరమైన బోధనలను అందరు ఆహ్వానించారు.

నేను ముందుగా టొరాంటొలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశమును గూర్చి మీకు తెలుపెదను. టొరాంటో మూడు చోట్ల ఇంటర్వ్యూలు ఇవ్వడమే గాకుండా యూనివర్సిటిలో కూడ ప్రసంగించాను. నేను కెనడా పర్యాటణలో ఇచ్చిన మొదటి ఇంటర్వ్యూను గ్లోబల్ న్యూస్ నెట్‌వర్క్ వారు ప్రసారం చేసినారు. ఈ న్యూస్ చానల్ కెనడాలో ప్రఖ్యాతిని గాంచిన ఒక చానల్. ఈ ఇంటర్వ్యూను సుమారు 3 లక్షల మంది వరకు వీక్షించినారు. ఇంటర్వ్యూ ప్రసారం ముగిసే వరకు ఇంటర్నెట్ ద్వారా ఒక లక్ష మంది ప్రజలు వీక్షిస్తున్నట్లు నివేదిక అందినది.

నా రెండవ ఇంటర్వ్యూను సి.బి.సి వారు ప్రసారం చేసినారు. ఈ చానల్ కూడ కెనడా జాతియ్య చానల్‌లో ఒకటి. ఆ చానల్‌కు చెందిన ప్రముఖ జర్నలిస్టు మరియు చీఫ్ కరస్పాండెంట్ గారైన పీటర్ జమీన్ బర్గ్ గారు నన్ను ఇంటర్వ్యూ చేసిరి. వీరు నా ఇంటర్వ్యూను తీసుకున్న రెండు వారాల తదుపరి దానిని అరగంట వరకు ప్రసారం చేసిరి. నేను ముందు తెల్పినట్లు గానే ఆ చానల్ కూడ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందినది. అంతేగాకా ఆ జర్నలిస్టు కూడ చాలా ప్రాముఖ్యతను కల్గినవాడు. ఇస్లాంను గూర్చి, ముస్లింలను, ముస్లిం దేశాల గూర్చి, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను గూర్చి, వారి అవశ్యకతను గూర్చి, నేడు ఇస్లాం ధర్మమును భ్రష్టు పట్టిస్తున్న దౌర్భాగ్యులను గూర్చి, అదే విధముగా ఇలా అనేక అంశాలపై చర్చిండం జరిగింది. నేను ప్రస్తావించిన విషయాలలో కొన్నింటిని వారు ప్రసారం

చేసిరి, కొన్నింటిని వదిలివేసిరి. మొత్తమునకు వారు ఎంతో ప్రత్యేకముగా కార్యక్రమమును ప్రసారం చేసిరి. ఈ న్యూస్ చానల్ ప్రసారాల వలన సుమారు పది లక్షల కెనడియన్ ప్రజల వరకు జమాఅత్ సందేశం అందినది. యూట్యూబ్ ద్వారా కూడ ఆ ఇంటర్వ్యూను సుమారు ఒక లక్ష మంది వీక్షించినారు. ఈ విధముగా వివిధ మాధ్యమాల ద్వారా జమాఅత్ సందేశం వారందరికి చేరినది.

అదే విధముగా గ్లోబ్& మేల్ అనే పత్రిక ఎంతో వివరముగా జమాఅత్‌ను గూర్చి ప్రచురించినది. యూనివర్సిటీలో ఇచ్చిన ప్రసంగమును కూడ అక్కడి అనేక పత్రికలు, సంచికలు ప్రచురించాయి. వాటి పాఠకుల సంఖ్య కూడ సుమారు 5 లక్షల వరకు ఉంటుంది.

ఇప్పుడు నేను మరొక కార్యక్రమమును గూర్చి మీముందు వివరించెదను. వార్షిక బహిరంగ సభ తరువాత మొదటి కార్యక్రమమును కెనడా రాజధాని ఆట్వాలో గల పార్లమెంట్ భవనంలో ఏర్పాటు చేయడమైనది. ఆ రోజంతయు పార్లమెంట్‌లోనే కార్యక్రమము కొనసాగినది. అనేక కార్యక్రమములు నిర్వహించినరి. వివిధ రంగాలకు చెందిన వ్యక్తులతో పరిచయం ఏర్పడినది. ఆ దేశ ప్రధానితో ప్రత్యేకముగా భేటి కాగా, వారి మంత్రి వర్యులతో కూడ ప్రశాంతమైన వాతవరణంలో భేటి ఏర్పాటు చేయడమైనది. వారు జమాఅత్‌కు అందిస్తున్న సహాయ సహకారాలకు వారికి నేను కృతజ్ఞతలు కూడ తెల్పినాను.

పార్లమెంట్ భవనంలో ఏర్పాటు చేసిన కార్య క్రమములో ఆ దేశ ప్రభుత్వ ఆరుగురు మంత్రులు, 57 మంది పార్లమెంట్ సభ్యులు, వివిధ దేశాలకు చెందిన 11 మంది విదేశాంగ మంత్రులు, అమెరికాకు చెందిన ప్రధాన కార్యదర్శి, లిబియా దేశ విదేశాంగ మంత్రులు, యు.కేకు చెందిన బంటర్ రాష్ట్ర మంత్రి వర్యులు కూడ పాల్గొనిరి. 30మందికి పైగా ప్రత్యేక అధికారములు గల వ్యక్తులు, వారిలో కార్య వర్గ నిర్వాహకులు, చీఫ్ మరియు మంత్రులు ఎవరిం ఇరికల్ ఫలోషిప్‌కు చెందిన డైరెక్టర్స్, కెనడియన్స్ రెడ్ క్రాస్ ముఖ్య సమాచార అధికారి, ఆర్.సి.యం.పి కి చెందిన అసిస్టెంట్ కమిషనర్, యూనివర్సిటి ఆఫ్ ఆట్వా మరియు కార్వేన్ యునివర్సిటికి చెందిన ప్రొఫెసర్స్, మరి కొందరు డేన్, అదే విధముగా ఉపాధ్యక్షులు, కెనడియన్ కౌన్సిల్ ఫర్ ముస్లిం సమస్థకు చెందిన డైరెక్టర్స్, యూ.ఎస్ ప్రభుత్వ ప్రతినిధులు మరికొందరు థింక్ థాక్ యొక్క సభ్యులు మొదలగు వారందరు పాల్గొన్నారు. మొత్తానికి అక్కడ వారందరితో ఎంతో అద్భుతమైన సమావేశం ఏర్పాటు చేయబడినది. వారందరు తమను తాము ప్రపంచ వ్యవహారాలన్నింటిని చక్కదిద్దు వారుగా భావించుకుంటారు. వారందరికి ఇస్లాం బోధనల దృష్ట్యా సందేశమును అందించడం జరిగింది. అదే విధముగా వారి నడవడికను గూర్చి, వారి వ్యవహార శైలిని గూర్చి వారికి తెలియ జేయడం జరిగినది. అంతేగాకా మీరు కేవలం ముస్లింలపై నిందలు వేయకుండా, మీరు అనుసరిస్తున్న విధానాలను కూడ ఒక్కసారి పరిశీలించుకోండి, మీ తప్పడు నిర్ణయాల వలన ప్రపంచములో అనేక సందర్భాలలో అల్లకల్లోల పరిస్థితులు ఏర్పడుచున్నాయని కూడ వారిని హెచ్చరించడం జరిగింది.

మొత్తానికి ఈ సమావేశం తరువాత వారు వెల్లడించిన అభిప్రాయాలను కూడ మీ ముందు ప్రస్తావించెదను.

పార్లమెంట్ సభ్యురాలైన జోడిసెగ్రో గారు తమ అభిప్రాయాలను ఈ విధముగా వెల్లడించిరి.

" అహ్మదియ్య జమాఅత్ అంతర్జాతీయ్య అధ్యక్షుల వారి ప్రసంగంలో మనము మూడవ ప్రపంచ యుద్ధం నుండి ఏ విధముగా బయట పడగలమో తెల్పు అనేక సూచనలను గలవు. ఈ వినాశనం నుండి రక్షించబడుటకు మనము పరస్పరం ఒకరికి ఒకరం సహాయం చేసుకుంటూ, అందుకు ఎంతగానో శ్రమించ వలసిన అవసరం ఎంతైన గలదు. ఈ సందేశమును ప్రపంచమంతటికి అందించవలసిన బాధ్యత మనపై గలదు. "

మరొక పార్లమెంట్ సభ్యుడు కెననవా గారు తమ అభిప్రాయములను ఇట్లు వెల్లడించిరి.

"హుజూర్ గారు చాలా తూలనాత్మకముగా అనేక అంశాలను తక్కువ సమయంలోనే చర్చించిరి. అహ్మదియ్య జమాఅత్ అంతర్జాతీయ్య అధ్యక్షులు పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశాల ఆధారముగా ప్రసంగించడం నన్ను ఎంతగానో ప్రభావితం చేసింది. నా లాంటి ధార్మిక విజ్ఞానం లేని వారందరికి ఈ ప్రసంగం ఎంతో శ్రేయస్సధాయకం. ఈ ప్రసంగము వలన నేను ఎన్నో విషయాలను గూర్చి తెలుసుకోగలిగాను".

ఈ విధముగా ప్రతి ఒక్కరు తమ తమ ఆలోచనల దృష్ట్యా నా ప్రసంగములోని వివిధ అంశాలను ఎంచకొని ఆ అంశంపై తమ అభిప్రాయాలను వెల్లడించ సాగిరి.

ఆ క్రమంలోనే ఇస్రాయిల్ దేశ దౌత్యవేత్త తమ అభిప్రాయాలను ఈ విధముగా వెల్లడించిరి.

" శాంతి స్థాపనకై ఇది ఎంతో అద్భుతమైన సందేశం. ఇతర ధర్మాల వారిని ఏ విధముగా గౌరవించాలి అనే అంశం వారి ప్రసంగాలలో గలదు. ఇస్లాంను గూర్చిన నా ఆలోచనలు నేడు పూర్తిగా మారిపోవడమే గాకా ఇస్లాంపై ఎంతో గౌరవం పెరిగినది. వారి ప్రసంగమును పుస్తక రూపంలో ప్రచురించి అనేకుల వరకు ఈ సందేశమును చేరవేయ వలెయును. ఒకవేళ ప్రజలందరు ఈ సందేశము ప్రకారం నడుచుకున్నచో ప్రపంచములోని సమస్యలన్ని పరిష్కారమగును. ఈ ప్రసంగములో సహనశీలతపై చేసిన సూచనలు, మరియు ముస్లింల, యూదుల ఇతరులందరి హక్కులను చెల్లించుటకు అందరు ప్రయత్నించాలని బోధించిన వారి బోధనలు నన్ను ఎంతగానో ఆకర్షించాయి. "

మరల సీనియర్ ఎమగ్రెషన్ న్యాయమూర్తి మరియు ఈ సంవత్సరమే ఆ దేశములో ని సర్ జఫరుల్లాహ్ ఖాన్ అవార్డు గ్రహిత లోయిస్ అర్బర్ గారు తమ అభిప్రాయాలను ఈ విధముగా తెల్పిరి:

" అహ్మదియ్య జమాఅత్ అంతర్జాతీయ్య అధ్యక్షుల వారు వ్యవహారిక భాషలోనే మన లోపాలను, తప్పిదాల వైపు మన దృష్టిని కేంద్రీకరింపజేస్తూ, వెను వెంటనే పాశ్చాత్య దేశాల సాంస్కృతి వలన ఎదురవుచున్న సమస్యలను మనకు వివరించిరి. పాశ్చాత్య దేశస్థులు కొన్ని సందర్భాలలో ధాంభికముగా వ్యవహరిస్తూ అల్ప సంఖ్యాకుల హక్కులను చెల్లిండం లేదని కూడ వారు ఈ సభా ముఖముగా తెలియ జేసిరి. "

మరొక పార్లమెంట్ సభ్యుడు రాజ్ సేన్ గారు ఇట్లు తెల్పిరి: "ఇస్లాం శాంతి సామరస్యములను బోధించు ధర్మమని తెలియజేయడం వలన ఈ శాంతి ప్రధమైన బోధనలను అనుసరించని, ఆచరించని ముస్లింలు స్వచ్ఛమైన ముస్లింలు కారని తెలియు చున్నది".

అదే విధముగా అరబ్ దేశానికి చెందిన మరొక పార్లమెంట్ సభ్యుడు మాజిద్ జవహిరి గారు తమ అభిప్రాయమును ఇట్లు తెల్పిరి:

" ప్రపంచములో శాంతిని ఏవిధముగా ఏర్పరచవచ్చునో నేడు మనము ఈ ప్రసంగము ద్వార తెలుసుకున్నాము. మనకు ఇది చాలా పెద్ద చాలెంజ్ మనమందరం కలసి మెలసి ఈ సమస్యను అధిగమించాలి. ఇదే విధముగా అనేక సమస్యలు మన ముందు గలవు. సముద్రపు సంపద, ఉగ్రవాదము. మొ॥ న వాటిని కూడ మనము అధిగమించవలెను. అందుకు మనమందరం ఎంతగానో కృషి చేయవలసి ఉండును."

మరొక పార్లమెంట్ సభ్యురాలు, పరిశోధన శాఖ మంత్రి వర్యులు క్రిష్టి డంకన్ గారు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి:

" ఈ జమాఅత్‌తో స్నేహం చేసినచో వారు ఆ స్నేహంను ఎల్లప్పడు నిలుపు కొందురు. తమ ప్రసంగములో హుజూర్ గారు ఎన్నో విషయాలను గూర్చి చర్చించిరి. ఉదా॥ న్యాయము, ధర్మము, శాంతి స్థాపన, నవ యువకుల శిక్షన, అంతర్జాతీయ్య స్థాయిలో ఐక్యమత్యం ఇవియే గాకా మనమందడరం కలసి మానవ జాతి హక్కులను నెరవేర్చుటకు ప్రయత్నించడం. అహ్మదియ్య జమాఅత్ నాకు ఒక కుటుంబము వంటిింది."

మరొక పార్లమెంట్ సభ్యుడు నికోలాడి ఓరియే తమ అభిప్రాయమును ఈ విధముగా వివరించిరి.:

" ఇది చాలా ఉత్తమమైన ఉపన్యాసం. ఇందులో ప్రపచములో గల అనేక సంక్షోభములను గూర్చి సంక్షిప్తముగా తెలుపడం జరిగినది. ఖలీఫా గారు తమ ధార్మిక నేత్రము దృష్ట్యా ప్రపంచ సమస్యలకు పరిష్కారం చూపిరి. జమాఅత్ అహ్మదియ్య ఒక పటిష్టమైన జమాఅత్. ధార్మిక సంఘాలకు ఆదర్శవంతమైన జమాఅత్ ఇది. ధార్మిక విభేదాలలో సహనం పాటించవలెనని వారు మార్గదర్శనం చేసిరి. అంతేగాకా కఠినత్వంను ప్రదర్శించినచో సమస్య మక్కిలి జటిలమగును అని, తదుపరి పరిణామాలు క్రూరత్వంనకు దారి తీయునని కూడ వారు బోధించిరి. అందువలనే మనము సహనం పాటించినచో ఆ సుగుణము వలన ప్రపంచములోనే ఒక గొప్ప మార్పును తీసుకరాగలమని కూడ వారు తెలియపర్చిరి. అహ్మదియ్య జమాఅత్ ఖలీఫా గారు ఈ సమావేశంలో పాల్గొని నామ మాత్రము కొన్ని విషయాలను చర్చించి అ తరువాత కృతజ్ఞత భరితమైన పదాలతో తమ ఉపన్యాసమును ముగించునని నేను భావించాను. కాని వారి ప్రసంగము విన్న తరువాత నేను గతంలో ఎన్నడు ఇంతకన్న ఉత్తమమైన ప్రసంగమును వినలేదని నాకు అర్థమైనది. నేడు ప్రపంచము ఎదుర్కొంటున్న సమస్యలంన్నింటికి వారు ఇస్లాం బోధనల ప్రకారముగా పరిష్కారము చూపిరి. ఉదా॥ వాతవరణ మార్పులు, ఆర్థిక సమస్యలు, పరస్పర యుద్ధాలకు దారి తీయు అంశాలు, అన్యాయం, అధర్మమని కూడ వారు తెల్పిరి. అంతేగాకా నేటి ప్రాపంచిక విపత్తుకు కూడ వారు పరిష్కారము చూపిరి. అంతేగాకా ధార్మిక విషయాలలో ఇతరులు అనవసరముగా జోక్యం చేసుకోకూడదని, పాశ్చాత్య దేశాలు చేస్తున్న ఆయుదాల వ్యాపారం సరైనది కాదని కూడ వారు హెచ్చరించిరి. ఈ సమావేశంలో పాల్గొనడం నేను ఎంతో అదృష్టవంతముగా భావిస్తున్నాను. శాంతిని నెలకొల్పు ఎన్నో విషయాలను నేను ఇక్కడ నేర్చుకున్నాను. ఈ అంశమే ప్రపంచానికి ఇస్లాం ను గూర్చి పరిచయం పెంచుతుంది. ఇదే ఉత్తమమైన మార్గం. "

జర్మని విదేశాంగ మంత్రి వర్యులు వర్నర్ వెండఫ్ గారు ఇట్లు తమ అభిప్రాయమును వెల్లడించిరి:.

'' ఖలీఫా గారు తమ ప్రసంగములో భవిష్యత్తుని చూపించిరి. మనమందరం కూడ శాంతియుత వాతవరణమును కోరుకుంటున్నాము. ఇస్లాం శాంతియుత ధర్మమని వారి ప్రసంగము ద్వారా తెలియుచున్నది. యూరప్‌కు వలన వచ్చు వారందరితో మనము స్నేహపూర్వకముగా జీవనం కొనసాగించవలెను. ప్రపంచ శ్రేయస్సు కోసం మన మందరం పాటు పడాలి అన్నదే ఈ ప్రసంగ సారాంశము. మానవులందరికి వారి ఇష్టానుసారం జీవనం కొనసాగించే స్వేచ్ఛను అందిస్తున్నట్లు ప్రపంచానికి విశ్వాసాన్ని కల్పించవలసిన అవసరం మనపై గలదు. "

నేను నా ప్రసంగములో ప్రభుత్వాలు ధార్మిక విషయాలలో అనగా పరదా, మస్జిద్ వంటి ఇతర అంశాలలో జోక్యం చేసుకోరాదని హెచ్చరించాను. వీటిపై తరుచుగా యూరప్‌లో ప్రశ్నలు ఉత్పన్నమవుతుంటాయి. ఇలాంటి ప్రశ్నల వలన ప్రపంచములో విపత్తులు, పీడనములు తలెత్తుతాయి.

అదే విధముగా అరబ్ దేశానికి చెందిన ఒక ముఖ్య ఇమాం, ధార్మిక పరిశోధకుడు ముహమ్మద్ జబ్బార్ గారు ఇలా ఉపన్యసించిరి.

" నేనొక సున్ని వర్గమునకు చెందిన ఇమాంను. అయినా కూడ వీరి ప్రసంగము శాంతి స్థాపనకు పునాది వేసినదని తెలుపుటకు నేను ఏ విధముగాను తడబడుట లేదు. నేటి ప్రపంచానికి ఇలాంటి ప్రసంగాలే అవసరం. ఖలీఫా గారి ప్రసంగము ఎంతో వివేకంతో కూడినది. ఎందుకనగా ప్రపంచ విపత్తులకు అన్ని వర్గాల వారు కారణమని తెల్పినారు కాని ఏదో ఒక వర్గము టార్గెట్ చేసి వారిని మాత్రవే నిందించలేదు. మనలోపాలను , తప్పిదాలను, మనము అంగీకరించవలెను. ఆ తరువాతనే శ్రేయస్సు కోసం పాటు పడాలి. ఈ విషయంను అనగా మానవులతో తప్పిదాలు జరుగుతుంటాయని ఇస్లాం బోధనల ఆధారముగా తెల్పిరి. వారిది చాలా ఉత్తమమైన ప్రసంగము. మన అవసరాలన్నింటిని తీర్చు మార్గములు ఖలీఫా గారి ప్రసంగములో గలవు. అంతేగాకా అధికారులకు న్యాయపరమైన సూచనలు, సలహాలు కూడ ఇచ్చిరి. ఇస్లామియా సిద్ధాంతాలను ఎంతో అందముగా వారు ప్రవేశ పెట్టినారు. అనేక సమస్యలకు వారు ఇతరుల మనస్సను నొప్పించకుండా అందరు నమ్మతించు విధముగా వారు పరిష్కారములను చూపిరి."

మరొక అతిథి గారెంట్ జెలియన్ గారిట్లు తెల్పిరి:

"ఖలీఫా గారి సందేశము ఎంతో ఉత్తమముగా యున్నది. వివిధ ధర్మాలో, సమాజాలలో నెలకొన్న అంధోళనకర పరిస్థితులకు వారు అనేక మార్గాలలో పరిష్కారం చూపిరి. అంతేగాకా ఆయుధాల వ్యాపారమును నియంత్రించడం వలనే ప్రపంచములో పరస్పరం శాంతియుతముగా జీవనం కొనసాగించ గలమని సాధరణముగా మనము ఇతర ధర్మాల వారిపై నిందలు వేస్తుంటాము. కాని

ఖలీఫా గారు మాత్రం ఈ పాశ్చాత్య దేశాలలో పర్యటిస్తూ ప్రపంచ శాంతి కోసం తమ వంతు కృషికి పాల్పడుచు ప్రపంచ స్థితిని మెరుగు పర్చుటకు ప్రయత్నిస్తున్నారు. ”

మరొక సిక్కు ధర్మమునకు చెందిన పార్లమెంట్ సభ్యుడు తమ అభిప్రాయమును ఇట్లు తెల్పిరి:

“ ఈ పాశ్చాత్య దేశాలే ప్రపంచ అశాంతికి కారణమని, అందుకు ఉదా॥ పాశ్చాత్య దేశాలు అమ్మకం చేయుచున్న ఆయుధాలు ఉగ్రవాదుల చేతికి ఎలా వెళ్ళుచున్నాయి అని ఖలీఫా గారు పశ్చిమ దేశాలను ప్రశ్నించిరి. అంతేగాకా కెనడియన్ ప్రజలలో నుండి ఉగ్రవాద చర్యలకు పాల్పడుటకు వెళ్ళిన వారిలో 20 శాతం మంది మహిళలు గలరని, అలాంటి వారి వలన వారి రాబోవు సంతానం కూడ ఉగ్రవాద చర్యలకే పాల్పడునని ఖలీఫా గారు హెచ్చరించడం ఆలోచించ దగిన అంశం. నేను ఎన్నడు ఈ విషయమును ఆలోచించలేదు. వారు పవిత్ర ఖుర్ఆన్ సూక్తుల ఆధారముగా ప్రసంగించడం నన్ను ఎంతగానె ఆకర్షించినది. అధికార బాధ్యతలను, న్యాసములను ఎంతో విశ్వాసంతో నెరవేర్చవలెనని కూడ వారు తెల్పిరి. ప్రభుత్వం కూడ ఒక న్యాసవేనని. కావున ప్రభుత్వ అధికారులందరు తమ తమ విధులను బాధ్యతగా నిర్వర్తించ వలెనని కూడ వారు తెల్పిరి. ముసల్మాను పండితులు సాధారణ మానవులను తప్పడు మార్గము వైపు మళ్లిస్తున్నారని అందువలనే రోజు రోజుకు విపత్తులు అధికమవుచున్నాయని తెల్పుచు, పాశ్చాత్య దేశాల ప్రభుత్వాలు అధికారులకు స్వయముగా బాధ్యతలను నెరవేర్చు స్వతంత్రమును, ఇతరుల హక్కులను చెల్లించుటకు, తాము చేసిన వాగ్దానాలను నెరవేర్చుటకు సంపూర్ణముగా ప్రయత్నించి చూపాలని కూడ వారు చాలెంజ్ ఇవ్వడం జరిగినది. అంతేగాకా ధార్మిక విషయాలలో తల దూర్చకూడదని, ఎలాంటి ఆంక్షలు విదించకూడదని కూడ వారు తెల్పిరి. వారు ఎంతో తెలివిగా పాశ్చాత్య దేశాలను హెచ్చరించిరి. ”

ఈ కొన్ని అభిప్రాయాలను నేను మీ ముందు ఉంచాను. ఇలాంటి అభిప్రాయాలు మినిష్టర్లు, ఇతర వ్యక్తులు వ్యక్త పర్చినవి ఇంకా అనేకముగా గలవు.

అదే విధముగా హిల్ పార్లమెంట్‌లో నిర్వహించిన కార్యక్రమమును మీడియా ప్రసారం చేసినది. ఒకవైపు ప్రధాన మంత్రి గారే స్వయముగా తమ ట్వీట్‌లో నేను నేడు ఆట్వాలో నిర్వహించిన అహ్మదియ్యా జమాఅత్ సమావేశంలో పాల్గొన్నాను, ఆ సమావేశంలో ఖలీఫా గారితో బేటి కావడం నాకు ఎంతగానో ఆనందాన్ని కల్గించినదని పేర్కొన్నారు. ఆ ట్వీట్‌లో వారు నా ఫోటోను కూడ పోస్ట్ చేసిరి. ఆ విధముగా ఆ ట్వీట్ కార్యక్రమము కొనసాగెను. అ తరువాత ఆ ట్వీట్ కార్యక్రమమునంతయు పత్రికల వారు పూర్తి వివరణతో వారి వారి పత్రికలో ప్రచురించిరి. ఈ వార్త పత్రికల ద్వారా సుమారు 45 లక్షల మంది వరకు జమాఅత్ సందేశము చేరవేడం జరిగినది.

అదే విధముగా టొరాంటాలో ఏర్పాటు చేసిన శాంతి సదస్సు వేడుకలో 614 మంది ముస్లిమేతరులు, అహ్మదియేతర అతిథులు పాల్గొన్నారు. వారిలో వివిధ పట్టణాలకు చెందిన మేయర్స్, కౌన్సిలర్స్, పాత్రికేయులు, డాక్టర్స్, ప్రొఫేసర్స్, టీచర్స్, న్యాయవాదులు. ధార్మిక సేవకులు గలరు.

శాంతి సదస్సులో పాల్గొన్న ప్రెన్‌బెటరియన్ చెర్స్ ఫాద్రి గారు తమ అభిప్రాయమును ఇట్లు వెల్లడించిరి. ఈ రోజు అహ్మదియ్యా జమాఅత్ ఖలీఫా గారి ప్రసంగము నన్ను ఎంతగానో ఆకట్టుకున్నది. ఎందుకనగా ఇది శాంతి, ప్రేమ, సోధర భావంను పెంపొందించు సందేశం, ఈ సందేశం కేవలం ఏదేని ఒక జాతి, ఒక ప్రాంతము, ఒక వర్గము వారికి మాత్రమే కాకుండా పూర్తి ప్రపంచము కొరకు ఇవ్వబడిన సందేశం. ఎన్నో తప్పిదాల వలన ప్రపంచములో నేడు భయంకరమైన పరిస్థితులు నెలకొన్నాయి. కాని మన మధ్యలో పోలికలు అనేకముగా ఉన్నాయని, విభేదాలు తక్కువగా ఉన్నాయనే విషయం మాత్రము నేడు ఖలీఫా గారి ప్రసంగం ద్వారనే తెలుసుకున్నాను. ఇలాంటి శుభ సందేశమును ప్రపంచ ప్రజలందరు ఆలకించవలెను.

మరొక అతిథి గ్రేగ్ కెనడి గారు వారి సోదరి కొన్ని రోజుల క్రితమే ఇస్లాంను స్వీకరించినది. ఈ విషయమును వారు దృష్టియందుంచుకొని తమ అభిప్రాయమును ఇలా వ్యక్త పర్చిరి.

“నేను ఈ రోజు నా సోదరితో ఈ సదస్సులో పాల్గొనుటకు వచ్చాను. ఎందుకనగా నా సోదరి కొన్ని రోజుల క్రితమే ఇస్లాం ధర్మమును స్వీకరించినది. కావున జమాఅత్ అహ్మదియ్యా బోధనలు ఏవిధముగా ఉన్నాయో తెలుసుకోవాలనే కుతూహలంతో నేను ఇక్కడికి వచ్చాను. ఇక్కడ అహ్మదియ్యా జమాఅత్ ఖలీఫా గారు ఇచ్చిన ప్రసంగమును విన్న తరువాత నా సోదరి ఇతరులను ప్రేమించే, ఇతరులకు సేవలందించే, ఒక జమాఅత్‌లో చేరినందున నా సంతోషానికి అవదులు లేకుండా పోయినవి. నేను ఆలకించిన విషయాలతో ఎంతో సంతృప్తిని పొందినాను.”

ఆ శాంతి సదస్సులో ప్రపంచములో జమాఅత్ అహ్మదియ్యా అందిస్తున్న సేవలను గూర్చి అతిథిలకు విడమర్చి తెలుపడం జరిగినది.

అదే విధముగా మరో పార్లమెంట్ సభ్యుడు, నాయల్ అసోషియేషన్స్‌కు చెందిన అధ్యక్షులైన ముమమ్మద్ అల్ హలా వాజి గారిట్లు తమ అభిప్రాయమును ఇట్లు తెల్పిరి:

“నేటి సందేశం ఎంతో ఉన్నతముగా యున్నది. మనమందరం ప్రేమాభిమానాలతో కలసి మెలసి యుండవలెయును. మనము ఎవ్వరిని ద్వేషించకూడదు. ఒకవేళ మనము పరస్పరం ద్వేషించుకున్నచో ప్రపంచములో శాంతి నొలకొనలేదు. నేను పార్లమెంట్‌లో ప్రసంగము వింటున్న సందర్భములో ఒక ముస్లిం మార్గదర్శకుడు మా పార్లమెంట్‌లో ఇంత అనర్గళంగా మాట్లాడగలడని నేను ఊహించలేదు. ఎలాంటి ఆందోళన వారిలో కనిపించలేదు. పూర్తి విశ్వాసంతో తమ ప్రసంగమును ముగించిరి. వారి ప్రసంగము వలన వారు తెల్పిన ఇస్లాం స్వచ్ఛమైనదని అందరు అభిప్రాయ పడసాగిరి. నేడు జరుగుచున్న యుద్దాల వెనుక కొన్ని శక్తులు గలవు. అవి ఈ యుద్దాల ద్వారా తమ ప్రయోజనాలను పొందుచున్నాయి. నేటి ప్రసంగము అందరిని ప్రేమించు, ఎవ్వరిని ద్వేషించకు అనే అంశంపై నే గలదు. మనము దీనినే మన ప్రణాళికగా గుర్తించవలెను. ఇదే సత్యం.”

జుమీతా కమిటి సభ్యులు అబూ యూసుఫ్ గారు ఇట్లు తెల్పిరి: “ నేడు నేను నా కన్నులతో వీక్షించిన దానితో, నేను ఆలకించిన విషయముతో ఎంతో సంతృప్తి చెందాను. అహ్మదియ్యా జమాఅత్ ఇమాం గారు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవిత విషయాలను ఎన్నింటినో తమ ప్రసంగములో వివరించిరి. అంతే గాకా వాటిపై ఆచరించవలెనని కూడ వారు మనలను ప్రోత్సహించిరి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ జీవితంలో ఎవరిని కూడ బలవంతముగా ఇస్లాంలో చేర్చలేదని వారు తమ ప్రసంగము ద్వారా నిరూపించిరి. అదే విధముగా వారు (స) ఏ విధముగా మానవ సేవలు అందించారో కూడ వారు మనకు తెల్పిరి. పవిత్ర ఖుర్ఆన్ ఆధారముగా అనగా లా ఇక్రాఫిద్దీన్ ప్రకారముగా వారు మనకు ఇస్లాం బోధనలను గూర్చి వివరించిరి. అంతేగాకా హజ్రత్ ముమమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం క్రైస్తవులతో, యుూదులతో, హిందువులతో మరియు ఇతర ధార్మిక ప్రజల హక్కులను ఏ విధముగా చెల్లించినారో కూడ వారు తమ ప్రసంగములో మనకు తెల్పిరి. అంతేగాకా మనమంత మానవుల వైనందున మనమందరం సమానులమేనని కూడ వారు గుర్తుచేసిరి.”

మరల మూడవ కార్యక్రమము యార్క్ యూనివర్సిటిలో నిర్వహించిరి. ఈ యార్క్ యూనివర్సిటి కెనడాలోనే అతి పెద్ద యూనివర్సిటి. ఆ యూనివర్సిటికి 11 ఉపశాఖలు గలవు. ముఖ్య యూనివర్సిటిలోనే 53 వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఆ యూనివర్సిటిలో బోధించే ప్రొఫేసర్స్‌ల సంఖ్య 7 వేలకు పైనే గలదు. ఈ యూనివర్సిటిలో ఇప్పటి వరకు 3 లక్షల మంది విద్యార్థులు తమ విద్యను పూర్తి చేసుకున్నారు. నా ప్రశ్నకు సమాధానముగా ఆ యూనివర్సిటి యెుక్క చాన్సలర్ గారు యార్క్ యూనివర్సిటి కెనడాలోనే మూడవ పెద్ద యూనివర్సిటి అని తెల్పిరి.

ఈ కార్యక్రమములో పాల్గొన్న మిత్రులు ఒకరు కాట్ కారియర్ గారు యూనివర్సిటి ఆఫ్ టొరాంటోకు చెందిన పూర్వ సభ్యులు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి. “ ఈ రోజు ఎంతో శుభప్రదమైన రోజు. మనమందరము కలసి శాంతి స్థాపనకోసం కృషి చేస్తున్నమనే విషయం తెలుసుకొనగా నాకు ఎంతో ఆనందము కల్గినది. మన కన్న పూర్వికుల హక్కులు నేలరాలి పోయాయి. ” వారు మన జమాఅత్‌ను గూర్చి చర్చించుచూ “ ఇక్కడి ప్రభుత్వం జమాఅత్‌కు అందించవలసిన సహాయమునకు కూడ అందించడం లేదు. అహ్మదియ్యా జమాఅత్ ఇమాం గారు ప్రసంగించిన ప్రసంగమంతయు మనస్ఫూర్తితో కూడుకున్నది. ఈ విషయం నన్ను ఎంతగానో ఆకట్టుకున్నది. మనస్ఫూర్తిగా వెల్లడించిన విషయాలు జ్ఞాపకాలుగా మదిలో నిలిచిపోతాయి. మనము ఇష్టపడే సందేశమునే వారు ప్రపంచపు మరో భాగం నుండి వచ్చి మనకు అందించుచున్నారు. ”

అదే విధముగా మరొక విద్యార్థిని సేరల్ క్రెస్ ఇట్లు తమ అభిప్రాయమును తెల్పినది:

“ఇస్లాం యెుక్క స్వచ్ఛమైన బోధనలను తెలుసుకొనుటకు ఈ వేధిక చాలా లాభధాయకముగా నిలిచినది. ఈ రోజు నాకు ఇస్లాంను గూర్చి కొన్ని విషయాలు తెలిసినవి. ఇకపై నేను అపోహలను అనుసరించను. అహ్మదియ్యా జమాఅత్ ఇమాం గారు శాంతి స్థాపన కోసం ఎన్నో విలువైన సలహాలు, సూచనలు చేసిరి. మనందరి ధార్మిక బోధనలన్నియు బహుశా ఒకే పోలికను కల్గి యుండును అని ఖలీఫా గారు తెల్పిన విషయం నిజంగా మనమందరం ఆహ్వానించదగినది. మనందరి ధార్మిక స్థాపన యెుక్క లక్ష్యం ఒక్కటేనని తెలుపడం నన్ను ఎంతో ఆకట్టుకున్నది”.

మరొక యూనివర్సిటికి చెందిన జర్నలిజం విభాగముకు చెందిన ఒక ప్రొఫెసర్ మన సదుస్సులో ప్రసంగించ బడుచున్న ప్రసంగాలన్నింటిని వినుటకు తన విద్యార్థులందరిని పంపిరి. వారిలో ఒక మహిళ పాత్రికేయురాలు యూసర్ అల్‌బ్రాని తమ అభిప్రాయాలను ఇట్లు తెల్పిరి: “పరస్పరం సంధి చేసుకుంటూ మన మందరం జీవనం కొనసాగించాలని ఖలీఫా గారు తెల్పిన విషయం నన్ను ఎంతగానో అబ్బుర పరిచింది. ఒక జర్నలిస్ట్‌గా నేను ఎక్కువగా శాంతి స్థాపన మరియు మహిళల హక్కుల అంశాలపై వ్యాసాలు వ్రాస్తుంటాను. కాని ఒక ఆధ్యాత్మిక మార్గదర్శకుడు ఈ అంశాలపై ప్రసంగించినచో అట్టి ప్రసంగానికి చాలా ప్రాముఖ్యత లభిస్తుంది. ముస్లిం దేశాలలో ఏర్పడిన అనైతిక వాతవరణంనకు కారణం ముస్లిమేతర ప్రభుత్వాలు చేస్తున్న కుట్రలేనని ఖలీఫా గారు విడమర్చి తెల్పినారు. ప్రపంచ పరిస్థితులను చూసినచో దు:ఖం కల్గుచున్నదని ఖలీఫా గారు తెలుపడం నన్ను భావోద్రేకమునకు గురి చేసినది. ”

మరల ఒక ఫాద్రి గారు తమ అభిప్రాయమును ఇట్లు తెల్పిరి: “ ఖలీఫా గారు పవిత్ర ఖుర్ఆన్ ఆధారముగా వివరించిన విషయాలు చాలా సులువుగా అర్థమైనవి. కొన్ని ప్రత్యేక ధనిక దేశాల మద్దతుతోనే నేడు ప్రపంచములో యుద్ధాలు కొనసాగుచున్నవి, ఒక వేళ ఆ ధనిక దేశాలు తమ మద్దతును ఉపసంహరించుకున్నచో ఈ యుద్ధాలు అంతరించిపోవునని ఖలీఫా గారు తెల్పిన విషయంతో నేను ఏకీభవించ కుండా ఉండలేక పోవుచున్నాను. ”

ఆ తరువాత మేము సస్కాటూన్‌కు వెళ్ళినాము. అక్కడ కూడ ప్రెస్ కాన్ఫెరెన్స్ నిర్వహించడం జరిగినది. జమాఅత్ కార్యక్రమాలు నిర్వహించబడినాయి. ఆ కార్యక్రమాలలో ఇతరులెవ్వరు పాల్గొనలేక పోయినను అక్కడి వివిధ చానల్స్ మరియు రేడియో కార్యక్రమాల ద్వారా సుమారు 17 లక్షల 80 వేల మంది వరకు జమాఅత్ సందేశమును అందించడం జరిగినది.

ఆ తరువాత రజైనాలో గల మహమూద్ మస్జిద్ యెుక్క ప్రారంభోత్సవ కార్యక్రమము ఏర్పాటు చేయడమైనది. అక్కడ జుమా నమాజ్ తరువాత సాయంకాలం వేళలో ఒక హెూటల్‌లో రిసిప్షన్ ఏర్పాటు చేయగా సుమారు 200 లకు పైగా అతిథులు పాల్గొన్నారు. ఆ కార్యక్రమములో సస్కాటూన్ రాష్ట్రంకు చెందిన ముఖ్య మంత్రి, ఉప ముఖ్య మంత్రి, మేయర్, ప్రజా సంక్షేమ శాఖకు చెందిన మంత్రి వర్యులు, ప్రతిపక్ష పార్టికి చెందిన డిప్యూటి సభాపతి, సమీపంలో గల వివిధ పట్టణాల మేయర్‌లు, సస్కాటూన్ యూనివర్సిటికి చెందిన చాన్సలర్, డిప్యూటి చాన్సలర్ అదే విధముగా రేజీనా యూనివర్సిటికి చెందిన ధార్మిక విద్యా విభాగానికి చెందిన అధికారులు, ప్రొఫెసర్స్, ఫాద్రిలు, పోలిస్ శాఖకు చెందిన ముఖ్య అధికారులు, ఇతర ప్రభుత్వ విభాగాలకు చెందిన అధికారులు కూడ ఆ కార్యక్రమములో పాల్గొన్నారు. ”

రెజీనాకు చెందిన ప్రపంచ ధార్మిక అధ్యాపకుడు మస్జిద్ ప్రారంభోత్సవంలో పాల్గొని నా ప్రసంగము విన్న తరువాత తన అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి: “ఎంతో వివేకవంతమైన, మనస్సును పులకరింపజేయు ప్రసంగము ఇది. ప్రపంచ ధార్మిక అధ్యాపకుడిగా నేను విన్న ప్రసంగాలలో అన్నిటికన్న ఉ

త్తమమైన ప్రసంగము ఇది. ఒక వేళ ప్రపంచ ప్రజలందరు ప్రపంచ శాంతిని ఆశిస్తున్నచో అది కష్టాలలో ఉన్న పేదవారిని వదిలివేయడం వలన సాధ్యముకాదని ఖలీఫా గారు తెల్పిన ఈ విషయం ఎంతో ఆలోచించదగినది. అందరు ఆచరించ దగినది. నా దృష్టిలో ఇది చాలా ప్రాముఖ్యత గల సందేశం. నేడు ముస్లిం దేశాల పరిస్థితుల వలన ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలకు ఖలీఫా గారి సందేశం పూర్తి ఉపశమనాన్ని ఇస్తుంది. ఈ భయంకర పరిస్థితులను దూరం చేయు బాధ్యతను వారు తీసుకున్నారు. కావున భిన్న సాంస్కృతి, విభిన్న ధర్మాల గల మన దేశ ప్రజలు పరస్పరం సహకరించుకుంటూ, ఐక్యమత్యముతో ఉంటూ, ఒకరిని మరొకరు గౌరవించుకున్నచో మనకు ఎంతో ప్రయోజనం చేకూర్చును. "

అదే విధముగా సిస్కాటూన్ శాసన సభా సభ్యులు పాల్ మేరి మన్ గారు తమ అభిప్రాయమును ఈవిధముగా వెల్లడించిరి. "రాజకీయ, ప్రాపంచిక కార్యక్రమాలు అనేక రకాలుగా ఉంటాయి. అచట ప్రజలు ఎంతగానో ఆలోచించి తమ అభిప్రాయాలను వెల్లడిస్తారు. ప్రజలపై తమ చెరగని ముద్రను వేయడానికి ప్రయత్నిస్తుంటారు. కాని అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారిలో ఇలాంటి ఏ విధమైన లక్షణాలు కనిపించలేదు. వారు ఎంతో ఆప్యాయతతో తమ వైపు ప్రజలు ఆహ్వానిస్తున్నట్లు నాకు అనిపిస్తుంది. అందరిని ప్రేమించుటకు, ఆదరించుటకు వారు సిద్ధముగా ఉన్నట్లు నాకు తలపిస్తున్నది. వాస్తవానికి ఈ క్రమమునే ధార్మికము, ఆధ్యాత్మికము అంటారు. అనగా తమ పొరుగు వారిని ప్రేమించడం, వారికి సహకరించడం. (పొరుగు వారితో ఏవిధముగా వ్యవహరించాలనే విషయాన్ని కూడ నేను అక్కడ వివరించాను. దానినే వారు గుర్తు చేస్తూ తమ ఆలోచలను తెల్పుచుండిరి.) ఇస్లాం వాస్తవ బోధనలను ప్రపంచమంతయు వ్యాపింపజేయుటకు ఇలాంటి ఒక జమాఅత్ ప్రపంచములో తప్పని సరిగా ఉ ండవలెను. ఎందుకనగా సస్కాటూన్‌లో అనేక ధర్మాల వారు జీవనం కొనసాగిస్తున్నారు. కావున ఒకరు మరకొరిని గౌరవించుకోవడం కోసం, మత సామరస్యమును పెంపొందించు కోవడం కోసం ఇలాంటి బోధనలు తప్పక ఉ పయోగ పడును. "

సస్కాటూన్ రాష్ట్రమునకు చెందిన ప్రతి పక్ష నేత ట్రెంట్ వెదర్‌స్పోన్ గారు తమ అభిప్రాయమును ఇట్లు వెల్లడించిరి: " ఈ రోజు ఎంతో అందమైన సదస్సు నిర్వహించబడినది. జమాఅత్ అహ్మదియ్య ఇమాం గారి సందేశం ఎంతో విలువైనది, ప్రాముఖ్యతను కల్గియున్నది. ఆ ప్రసంగం మన ధర్మాలలో మిళితమైన అనేక అంశాలను మన ముందు ప్రవేశపెట్టినది. కెనాడాలో గల అహ్మదీయులు మానవత్వంనకు ప్రాముఖ్యతను ఇచ్చే అభిమతమునకు ప్రాధాన్యత నిచ్చేదరని వారు మనకు తెలిపినారు. అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారు తెల్పినట్లు మన కోసం మనం ఇష్టపడునదే, ఇతరుల కోసం ఇష్టపడవలెను మనందరికి ఆదర్శవంతమైనది. పరస్పరం సహకరించుటకు మత సామరస్యమును పెంపొందించుకోవాలని వారు సందేశంను అందించారు. వారు నిర్దేశించిన ఈ సూచనలన్నియు మనము ఆచరించదగినవే, వారి ఈ సూచనలు కేవలం మన రెజినా పట్టణం, సస్కాటూన్ రాష్ట్ర పటిష్ఠతకే పరిమితము కాకుండా మన దేశ మరియు ప్రపంచ అభివృద్ధి మరియు పటిష్ఠతకు కూడ దోహదపడును. "

ఆ తరువాత రెజినాలో రెజీన మస్జిద్ ప్రారంభోత్సవ కార్యక్రమమును అక్కడి మీడియా ప్రసారం చేసినది. ఆ తరువాత అనేక టీ.వి చానల్స్ వారితో, పాత్రికేయులతో ప్రెస్ మీట్ మరియు వ్యక్తి గత భేటి కూడ జరిగినది. టీ.వి మరియు పాత్రికేయులందరు కలసి ఏడుగురు గలరు. ఈ విధముగా రెజినా మస్జిద్ ప్రారంభోత్సవ కార్యక్రమమును ప్రసారం చేయడం ద్వారా, ప్రెస్ కాన్ఫెరెన్స్ నిర్వహించడం ద్వారా సుమారు 19లక్షల 70 వేల మంది వరకు జమాఅత్ సందేశం అందడం జరిగినది.

అదే విధముగా రెజినా మస్జిద్ ప్రారంభోత్సవ కార్యక్రమము తరువాత లైడ్ మినిస్టర్ పట్టణంలో మస్జిద్ బైతుల్ అమాన్ ప్రారంభోత్సవ కార్యక్రమమును కూడ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో కూడ 49 మంది అహ్మదియేతర అతిథులు పాల్గొన్నారు. వీరిలో సస్కాటోన్ రాష్ట్రానికి చెందిన శాసన సభా సభ్యులు., పూర్వపు పార్లమెంట్ సభ్యులు, నూతనంగా ఎన్నుకోబడిన మేయర్‌లు, డిప్టి మేయర్‌లు, కౌన్సిలర్స్, ప్రొఫెసర్స్ ఉపాధ్యాయులు, పాత్రికేయులు, ఇతర జీవన విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

ఎమిగ్రేషన్ మరియు డిఫెన్స్‌కు చెందిన పూర్వపు మంత్రి వర్యుల జాసన్ కెన్ని గారికి జమాఅత్‌తో మరియు నాతో వ్యక్తిగత సత్సంబంధాలు ఉన్నందున వారు కూడ ఆ కార్యక్రమములో పాల్గొని తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి. "జమాఅత్ అహ్మదియ్య చూడడానికి ఒక సాధారణ జమాఅత్ వలె కనిపించినను అది ఎన్నో పెద్ద పెద్ద కార్యములను చేపట్టుచున్నది. ఇస్లాం యొక్క తేజోవంతమైన సత్యతను ప్రపంచము ముందు ప్రవేశ పెట్టుచున్నది. నేడు ప్రపంచములో దౌర్జన్యము కొనసాగుచున్నందున ఇస్లాం ధర్మము దౌర్జన్యమునకు అనుమతి నిస్తుందని ప్రపంచ జనులు భావిస్తున్న సమయంలో జమాఅత్ అహ్మదియ్య ఆ భావనలను అన్నింటిని తొలిగిస్తున్నది. జమాఅత్ అహ్మదియ్య ప్రవేశ పెట్టుచున్న ఇస్లాం కెనడా దేశ సాంస్కృతికి పూర్తిగా అనుకూలంగా ఉన్నది. అంతేగాకా శాంతికి నిలయముగా నిలుస్తున్నది. ఈ మస్జిద్ ప్రారంభోత్స కార్యక్రమము మరియు ఖలీఫా గారి పర్యటన కెనడా ప్రజలందరి విజ్ఞానంను పెంచుటకు కారణమగుచున్నది. అంతేగాకా వారు ఇస్లాం యొక్క వాస్తవమైన రూపంను ప్రపంచానికి పరిచయం చేస్తున్నారు. పైగా మస్జిద్‌ను గూర్చి, ఇస్లాంను గూర్చి ప్రజల హృదయాలలో తలెత్తే ఎన్నో ప్రతికూల ప్రశ్నలను వారు నివృత్తి చేసారు. ఈ ప్రాంతములో మస్జిద్ ప్రారంభోత్సవం ఎంతో శుభదాయకం, మన ధార్మిక స్వాతంత్రమునకు ఒక నిదర్శనం. "

నేను తెల్పినట్లుగా వారికి జమాఅత్‌తో చాలా అవినాభావ సంబంధము ఉన్నది, లాహోర్‌లో మస్జిద్ దారు జిక్‌ర్ మరియు మాడల్ టౌన్‌లో జరిగిన విస్ఫోటనం వలన అనేకులు అమరులైన సమయంలో వీరు మంత్రిగా కొనసాగుచుండిరి. ఆ దుర్ఘటనపై అందరికన్న ముందు ఓదార్పుతో కూడిన ఫోన్ నాకు వీరి నుండే వచ్చినది. అంతేగాకా వారు అమరుల కుటుంబీకులందరికి కెనడాలో రక్షణ కల్పించుతూ, వారికి నివాసయోగ్య ఏర్పాట్లు చేయుదునని వాగ్దానం కూడ చేసిరి. ఆ తరువాత వారు తమ వాగ్దానమును కూడ పూర్తి చేసిరి. అల్లాహ్ తాలా కృపానుసారం అమరుల కుటుంబాలన్నియు కెనడాకు సురక్షితముగా చేరుకొని జీవనం కొనసాగిస్తున్నాయి.

కార్యక్రమములో పాల్గొన్న మరొక అతిథి జాన్ గోర్‌మ్లే గారు ఒక రేడియో కార్యక్రమములో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారు తమ అభిప్రాయాలను ఈ విధముగా వెల్లడించిరి: "మస్జిద్ ఆవశ్యకతను గూర్చి అనేక విషయాలను వెల్లడించడమైనది. (మరల వారు నా ప్రసంగమును ఆధారము చేసుకొని ఈ విధముగా తెల్పిరి) మస్జిద్ కేవలం ఆరాధనల కోసమే కాకుండా మానవులను ఏకం చేయు స్థలం. జమాఅత్ అహ్మదియ్య ఈ విధానాన్ని చాలా గొప్పగా అనుసరిస్తుంది. ఎక్కడైన ఎప్పుడైన ఉగ్రవాద చర్యలు సంభవించినచో అందరికన్న ముందు అహ్మదియ్య జమాఅత్ పరస్పర సంబంధాలను మెరుగు పరచడం కోసం, వివిధ ధర్మాల ప్రతి నిధులను ఏకం చేస్తుంది. అంతేగాకా దేశంను ప్రేమించడం కూడ విశ్వాసములోని ఒక భాగమేనని కూడ ఖలీఫా గారు తెల్పినారు. ఇవి ఇస్లాం బోధనలు, జమాఅత్ అహ్మదియ్య పూర్తిగా సమాజంనకు అనుగుణముగా నడుచుకుంటుంది. వారు ఎక్కడ జీవనం కొనసాగిస్తున్న కూడ అందరితో కలసి మెలసిపోతారు. అహ్మదీయులు ఉన్న ప్రాంతములో అక్కడి వ్యవస్థను పటిష్ఠము చేయుటకు అన్ని విధాలుగా ప్రయత్నిస్తుంటారు. "

ఆ తరువాత కెల్‌గిరి పట్టణములో నవంబర్ 11న శాంతి సదస్సును ఏర్పాటు చేయడమైనది. ఆ పట్టణములో కూడ జమాఅత్ సభ్యులు అధికముగా ఉన్నారు. అక్కడ చాలా సుందరమైన మస్జిద్‌ను నిర్మించడం జరిగినది. అక్కడ ఏర్పాటు చేసిన సదుస్సులో సుమారు 644 మంది అతిథులు పాల్గొన్నారు. ఆ అతిథులలో కొన్ని రోజుల క్రితమే పదవి నుండి వైదొల్గిన కెనడా మాజి ప్రధాన మంత్రి మరియు ప్రజుల ప్రస్తుత ప్రధాన మంత్రి కూడ ఉన్నారు. అల్బార్టాకు చెందిన మానవ వనరుల శాఖ మంత్రి వర్యులు, కెల్ గిరికి చెందిన మాజి మరియు ప్రస్థుత మేయర్‌లు, నేను ముందే తెల్పినట్లు మాజి మంత్రి వర్యులు జాసన్ కెన్ని గారు కూడ ఆ సదుస్సులో పాల్గొన్నారు. యూనివర్సిటి ఆఫ్ కెలిగిరి కి చెందిన డెన్ మరియు వైస్ చాన్సలర్స్ కూడ ఆ సదుస్సులో పాల్గొన్నారు. మరి కొందరు సమీప మేయర్‌లు, డిప్టి మేయర్‌లు, రెడ్ డియర్ కాలేజ్ చైర్మన్ మరియు శాసన సభా సభ్యులు మరియు జీవన విభాగానికి చెందిన ప్రభుత్వ అధికారులు, పాల్గొన్నారు. మొత్తానికి 600లకు పైగా సభ్యులు , పాల్గొన్నారు. వారందరు విద్యావంతులే.

కెనడాకు చెందిన మాజి ప్రధాన మంత్రి స్టీఫన్ హార్పర్ గారు తమ అభిప్రాయాలను ఈ విధముగా వెల్లడించిరి. " నేను అహ్మదియ్య జమాఅత్ ఇమాంను అనేక ప్రాంతాలలో ప్రసంగించగా విన్నాను. వారు ఎల్లప్పుడు ఇస్లాం యొక్క శాంతి సందేశాన్నే ప్రపంచములో వ్యాపింపజేయుటకు కృషి చేయుచున్నారు. ( ప్రసంగం తరువాత తమ ఆలోచనలను తెలుపుచూ మరల ఇట్లనిరి) నేటి సాయంత్రము కూడ వారు శాంతి సందేశమునే అందించారు. ఇది చాలా గొప్ప సందేశము, వారి జమాఅత్ సభ్యులందరు ఈ సందేశంనకు ప్రతి రూపం. అహ్మదియ్య ఇమాం గారు చేసిన సూచనలు అన్ని ప్రాధాన్యతను సంతరించుకున్నవే. ప్రతి ఒకరు వాటిని శ్రద్ధగా ఆలకించవలెను. ఎందుకనగా నేటి సమాజంలో కొన్ని అల్లరి మూకలు ఇస్లాంను అప్రతిష్ఠ పాలు చేయుటకు ప్రయత్నిస్తున్నాయి. సాధారణ ప్రజలు వారు ఆచరిస్తున్నదే ఇస్లాం అని తప్పుడు అభిప్రాయాలను ఏర్పర్చుకొనుచున్నారు. ఇస్లాం అనగా శాంతియేనని ఖలీఫా గారు తెల్పినారు. ఇస్లాం అనగా అల్లాహ్ తాలా మరియు అతని ప్రాణకోటిని ప్రేమించడం. అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారు సమస్యలన్నింటికి అవి సామాజికమైనవైనను, ప్రాపంచికపరమైనవే అయినను, లేదా మధ్య తూర్పు దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలే అయినను ఎంతో చాతుర్యంతో పరిష్కార మార్గాలను చూపినారు. ఇది అసాధారణమైన విషయమే అయినప్పటికి వారు ఎంతో చాక చక్యముగా చర్చించారు. ఒకవేళ మీలో ఎవరైన అహ్మదియ్య ఇమాం ప్రసంగమును వినకున్నచో వారు తప్పకుండా వారి ప్రసంగమును వినగలరని నేను ఈ సభా ముకముగా అందరిని కోరుచున్నాను. "

అదే విధముగా కెలిగిరి మేయర్ నాయిద్ నన్షీ గారు ఇలా తెల్పిరి: "

## ఇహపరలోకములో క్షేమమును యాచించు దుఆ

హజ్రత్ మూసా అలైహిస్సలాం తమ జాతి కొరకు ఈ దుఆ చేసిరి.

وَاكْتُبْ لَنَا فِي هٰذِهِ الدُّنْيَا حَسَنَةً وَّفِي الْاٰخِرَةِ اِنَّا هُدْنَا اِلَيْكَ

మా కొరకు ప్రపంచములో కూడ, పరలోకములో కూడ పుణ్యమును వ్రాయుము. నిశ్చయముగా మేము నీ వద్దకు (క్షమాపణ కోరుచు) వచ్చిన వారము.

(అల్ ఆరాఫ్:157)

దుఆలు కోరుచు: సేఠ్ ముహమ్మద్ బషీరుద్దీన్ జమాఅత్ మాజి రాష్ట్రాధ్యక్షులు ఆం.ప్ర. మరియు కుటుంబీకులు: హైదరాబాదాద్

ప్రొ|| ముహమ్మద్ సలీమ్ 9949356387 9949146660
Love for All Hatred for None
మస్తూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

చాలా మంచి ప్రసంగము. ఎంతో ధైర్యవంతముగా ఇస్లాం యొక్క శాంతి ప్రధమైన బోధనలను వారు వ్యాపింపజేయుచున్నారు. ఇస్లాంలో ఎలాంటి దౌర్జనమునకు చోటు లేదని కూడ వారు ఖలీఫా గారు తెల్పినారు. ముస్లింల ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక గొప్ప వ్యక్తి నుండి ఇలాంటి విషయాలు వినడం చాలా ఆశ్చర్యమును కల్గిస్తుంది. " అక్కడి మేయర్ గారి నామము ఆఘూఖాని.

కెల్ గిరి యూనివర్సిటికి చెందిన మరొక ప్రొఫెసర్ గారు తమ శ్రీమతితో సహా మన సదుస్సులో పాల్గొనిరి. వారు ఇట్లు తెల్పిరి: ఇది శాంతి ప్రధమైన సందేశం. ఈ సందేశం అందరికి అవసరము. మేము గ్రీకు సంతతికి చెందిన వారము. మనకు తెలియని వస్తువు పట్ల మనకు ప్రేమ ఎలా కల్గుతుంది అనేది మా గ్రీకు బాషలోని ఒక సామెత. నేడు ఇస్లాం పరిస్థితి కూడ ఇలానే ఉంది. ఇస్లాం గూర్చి వాస్తవము తెలిసినప్పడే ఇస్లాం పట్ల ప్రేమ పుట్టును. ఈ రోజు మేము అహ్మదియ్య జమాఅత్ ఇమాం ద్వారా ఇస్లాం బోధనలు విన్నాము. ఇకపై ఇస్లాంను పూర్తిగా అర్థం చేసుకొనుటకు ప్రయత్నిస్తూ, గతంలో కన్న అధికముగా ఇస్లాంను ప్రేమించెదము."

మరల అల్బార్టా పార్టి నాయకుడు, కెల్‌గిరి పార్లమెంట్‌లో గల ఎల్‌బో శాసన సభ సభ్యులు గ్రేన్ క్లర్క్ గారు తమ అభిప్రాయమును ఇట్లు వెల్లడించిరి.: "ఎంతో ప్రభావ వంతమైన సందేశము ఇది. ప్రపంచ అవసరాలను దృష్టి యందుంచుకొని ఈ సందేశము అందించినట్లుగా వారి ప్రసంగము గలదు. ఇస్లాం శాంతియుత ధర్మమని కెల్‌గిరి మరియు కెనడా ప్రజలందరికి కూడ తెలిసినది. ఇస్లాం శాంతియుత ధర్మమనే వాస్తవాన్ని ప్రపంచానికి చాటిచెప్పవలసిన బాధ్యత కూడ మనపై గలదు. "

మరొక అతిథి బ్రేయిన్ లిట్లే చీఫ్ తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ ఈ విధముగా తెల్పిరి: "అహ్మదియ్య జమాఅత్ ఇమాం తమ ప్రసంగమును కేవలం ప్రపంచశాంతి స్థాపన అనే అంశం వరకే పరిమితము చేసిరి. వారు ఎంతో శ్రేష్టముగా తమ భావాలను వ్యక్త పర్చినారు. ఇస్లాంను గూర్చి నాకు చాలా తక్కువగా తెలుసును. ఒకవైపు భయం పట్టుకొనగా, మరొవైపు మీడియా ఇస్లాంకు ప్రతి కూల దిశలో కథనాలు ప్రసారాలు చేయడం ప్రారంభించెను. ఫలితముగా నేను మనో వేదనకు గురైనాను. పవిత్ర ఖుర్‌ఆన్ నిజముగా కుతంత్రాలను బోధిస్తుందా? అని నేను ఆలోచించేవాడిని. కాని చివరికి నేడు నా ప్రశ్నలన్నింటి సమాధానాలు లభించాయి. ఇస్లాం శాంతి ప్రధమైన ధర్మమని అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారు పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తుల ఆధారముగా నిరూపించారు. గతంలో నేను ఎప్పడు ప్రయాణం చేస్తున్న ఎవరైనా మధ్య ఆసియాకు చెందిన వ్యక్తులు కనిపించినచో ఆ వ్యక్తులు ఎక్కడ ఉగ్రదాడులు చేస్తారో అని భయపడే వాడిని. కాని నేడు ఇస్లాం బోధనలు విన్నాక ఇస్లాం వలన భయము నొంద వలసిన అవసరమేమి లేదని అర్థమైనది. అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారు ఇచ్చిన సందేశం ప్రపంచానికి ఎంతో అవసరమున్నది. ఎందుకనగా ప్రపంచములో అసాంఘీక కార్యక్రమాలకు పాటుపడే సంఘాలు అధికముగా ఉద్భవించాయి, అందుకే మనము విధ్వేషమును ప్రేమతో, ఆప్యాయతతో ఎదుర్కోవాలని అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారు మనకు తెల్పినారు".

మరల కెల్లి గారనే ఒక అతిథురాలు తమ అభిప్రాయమును ఈ విధముగా వ్యక్త పర్చినది. "నేను ఎంతటి ప్రాముఖ్యత కల్గిన కార్యక్రమములో పాల్గొనుటకు వెళ్ళుచున్నానో నేను ముందుగా అంచనా వేయలేకుంటిని. ఈ కార్యక్రమములో తప్పక కుండా మీరు పాల్గొనాలని నన్ను ఆహ్వానించిన ఒక మిత్రురాలిని సంతోష పెట్టుటకు మాత్రమే నేను ఈ కార్యక్రమములో పాల్గొనుటకు వచ్చాను. ( ఈ మహిళ కూడ చాలా విద్యావంతురాలు) కాని నేను ఈ కార్యక్రమములో పాల్గొన్నందుకు చాలా సంతోషిస్తున్నాను. అన్ని కోణాలలో సధ్భావన కల్గిన ఇలాంటి కార్యక్రమమును నేను ఇంత వరకు ఎక్కడ చూడలేదు. అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారి సందేశం ఎంతో లాభధాయకముగా నున్నది. ఇస్లాం అన్ని జాతులను, అన్ని మతాల వారిని స్వాగతించు ధర్మమని, కావున ఇస్లాం ధర్మముతో భయమునొంద వలసిన అవసరము లేదని నాలాంటి అల్పురాలికి కూడ స్పష్టముగా అర్థమైనది.

మనము ముస్లింలను చాలాభాగ అర్థంచేసుకోనుటకు ప్రయత్నించాలి. (ముస్లిమేతరులు రచయితలు కూడ తమ అభిప్రాయాలను వినిపించిరి. వారిలో ఓరియంట్‌లీస్ట్ మరియు స్టేయిన్‌లేపూల్ వంటా వారి అభ్నిప్రాయాలు గలవు.) వారు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంగారు ఏ విధముగ శాంతి సామర స్యములకు పునాది వేసిరో మరియు ఏ విధముగా ఆ కాలంలో వారు (స) ఓర్పును వహించిరో ఆ కథనాలన్నింటిని కన్నులకు అద్దినట్లుగా ముస్లిమేతర అన్వేషకులు తెలుపడంనన్ను ఎంతగానో ప్రభావితురాల్నిచెసినది. అంతేగాకా వారు చాలా సూక్ష్మంగా పరిశోధనలు జరిపిన పిదనయె హజ్రత్ ముహమ్మద్ (స) గారు శాంతి స్థాపకులను వెల్లడించారు. ఇది ఎంతో మహత్కార్యం.

కేవలం పరిచయం ఉన్నందువలనే ఇతరులను మన కార్యక్రమాలకు ఆహ్వానించడమే గాకుండ వారికి ఇస్లాం యొక్క వైభవోపేతమైన బోధనలను కూడ పరిచయం చేయవలసిన బాధ్యత కూడ అహ్మదీయులదే. అప్పడు నెమ్మది నెమ్మదిగా ప్రచారం కొరకు మార్గం సులభమవుతుంది. కేవలం ప్రపంచపరమైన విషయాలకే ముచ్చటిస్తూ ఇస్లాంను పరిచయం చేయాకుండా పరిమిలము కాకుడదు. ఇప్పడు వారు తమ పాత˜స్నేహం వలన మన కార్యక్రమములో పాల్గొన్నారు. కాని మరో అహ్మదీ మిత్రురాలు వారికి ఇస్లాం, జమాఅత్ గూర్చి ఎలాంటి విషయాలు తెలుపలెదని వారి మాటల ద్వార అర్థం అవుచున్నది. ఈ విషయం వైపు మన అహ్మది యువతి యువకులు శ్రద్ధ ను కనబర్చాలి.

కేల్‌గిరికి చెందినా ఒక పోలిస్ ఉన్నత అధికారి డాడు రిచి గారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి;- ఎంతో ఉత్సాహ భరితమైన ప్రసంగం ఇది. ఇస్లాం ధర్మము ఏ విధముగా భిన్న సంస్కతుల వారిని ప్రోత్సహిస్తుందో అహ్మదియ ఇమాంమ్ గారు తెలిపినారు. మన సమాజానికి ఇలాంటి ప్రసంగాలు చాలా అవసరం. ఖలీఫాగారు ప్రసంగంతో ప్రజలందరిని ఏకం చేస్తున్నారు. అంతర్జాతీయ్య ధర్మముగా ఇస్లాంను వ్యాపింప జేయుచున్నారు. ఖలీఫా గారి ప్రసంగం నా మనసును కరిగించినది. ప్రత్యేకించి వారు ప్రపంచం ఎదుర్కోటున్న సమస్యలను గూర్చి మరియు వాటి పరిష్కార మార్గాలను వారు పవిత్ర ఖురాన్ బోధనల ఆధారముగా వివరించుచూ, ఇస్లాం శాంతి ప్రధమైన ధర్మమని, పరుల మనోభావాలు ఎలా ఉన్నా కాని ముస్లింములు సందికే అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని ఖలీఫా గారు హితోపదేశం చేయడం నన్ను ఎంతగానో ముగ్ధడిని చేసింది.

మరొక అతిథిరాలు అనీల లీయూరాన్ గారు తమ అభిప్రాయమును ఇలా వెల్లడించిరి." అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారు కెనడా మాజి ప్రధాని గారి సమక్షంలో పాశ్చాత్యదేశాలు సమన్యాయమును పాటించాలని, ప్రపంచ సమస్యలను అంతమొందించుటకు తమ వంతు కృషి చేయాలని సూచించడం నాకు ఎంతగానో నచ్చింది. అంతేగాకా నేడు ప్రపంచ సంక్షోభంనకు కారణం కేవలం ఒకే వర్గము వారని ప్రచారం చేస్తు వారిని నిందించడం సమంజసం కాదని ఖలీఫా గారు సత్యమును పలికారు.

కెనడాలో ఇండీజియన్ అనే ఒక తెగగలదు. వారు కెనడాలోని అతిపురాతన తెగగా గుర్తింపబడ్డారు, వివిధ తెగలుగా ఏర్పడి జనజీవనం కొనసాగిస్తున్నారు, వారు ప్రతి వస్తువుకు పట్టణాలకు వచ్చి వెళ్తూ ఉంటారు. మొత్తానికి వీరి మొదటి కెనడియన్ జాతిగా పిలవబడతారు. వారందరు కెనడా వాసులే, వారిలో ఒక అతిథి కి క్రొచిల్డ్ గారు ఇట్లు తమ అభిప్రాయమును తెల్పిరి;- "అహ్మదియ్య జమాత్ ఇమాం గారు ఎంతో ధైర్యముగా, ఎంతో విశ్వాసంతో ఇస్లాం ఉగ్రవాద చర్యలకు ఊతం ఇచ్చునని ఇస్లాంపై మోపబడిన నిందలను ఖండించిరి. అంతేగాక వారు పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తుల ఆధారముగా, ఇస్లాంపై మోపబడుచున్న నిందలు సరైనవి కావని నిరూపించే విధానాలు ఎంతగానో నచ్చినది. అదేవిధముగా పాశ్చాత్య దేశాలు మధ్యతూర్పు ఆసియ దేశాలను ఆయుధాలు విక్రయిస్తుందని ఖలీఫా గారు తెల్పడం కూడ వాస్తవమే. ఖలీఫా గారు పూర్వంలో ముస్లింలు చేసిన యుధాలన్ని కేవలం రక్షణ నిమిత్తమైనవే అని తెల్పుచూ "టు షవ్ హెండ్ టు అఫిసార్స్ " అనే పధం వాడిరి. ఆ పధం నన్ను ఎంతగానో ఆకట్టుకున్నది. నేను ఆ పదాన్ని ఎల్లప్పడు జ్ఞాప్తియందుంచు కుంటాను, అనగా ముస్లింలు చేసిన యుద్దాలు కేవలం దౌర్జన్యంను ఆపడం కోసమేనని ఖలీఫా గారు దౌర్జన్యం, హింసాత్మక చర్యల అర్ధంను అందరికన్న మంచిగా అర్థం చేసుకున్నారని నేను తెల్పుచున్నాను. అందుకే ఖలీఫాగారు మన ఇబ్బందులను కూడ చాలా వరకు అర్థం చేసుకోగలరు. వారిలో వీరి తేగలు గలవు. ఆయా తెగలకు చెందిన 10 మంది నాయకులు మన కార్య,క్రమములో పాల్గొన్నారు. వారితో కూడ భేటి జరిగినది. వారిలో కూడ ప్రచారం కొనసాగించాలి. ఈ విధముగా మనకు అహ్మదియ్యత్ ప్రచారం కొరకు మార్గములు తెరచుకుంటాయి.

కెల్‌గిరిలో టి.వి. రేడియో, ద్వారా ప్రసారం అయినాయి. 9.10 టి.వి. చానల్స్ మరియు పాత్రికేయులు మన కార్యక్రమాలను ప్రసారం చేస్తూ ప్రచురించాయి. వాటిలో 9.10 జాతియస్థాయి పత్రికలు గలవు. అదేవిధముగా కెల్‌గిరిలో ఏర్పటుచేసిన ప్రెస్ కాన్ఫెరెన్స్ మరియు ఇంటర్వ్యూల పరంపర కొనసాగినవి. వీటి ద్వారా మొత్తానికి 50 లక్షల మంది వరకు అహ్మదియ్య ప్రచారం చేరవేయడం జరిగినది.

కెనడా పర్యటనలో సాముహిక మీడియ ప్రసారాలు కొనసాగాయి. ఈ ప్రసారాలలో 32 టి.వి. చానల్స్ 5 వివిధ భాషలలో కార్యక్రమాలను ప్రసారం చేసాయి. వాటి ద్వారా 4 కోట్ల మంది వరకు ఇస్లాం మరియు అహ్మదియ్య సందేశం చేరవేయడం జరిగినది. అయా భాషలలో అనేక రేడియో స్టేషన్‌ల ద్వారా 30కి పైగా వార్తలు ప్రసారం అయినాయి. ఈ వార్తల వలన 8 లక్షల మందికి జమాఅత్ సందేశం అందినది.

మొత్తానికి 227 వార్త పత్రికలు 12 భాషలలో జమాఅత్ కార్యక్రమాలను, నా పర్యటణలను గూర్చి , నా ఇంటర్వ్యూలను గూర్చి ప్రచురించాయి. వీటి ద్వారా 48 లక్షల మంది వరకు జమాఅత్ సందేశం చేరవేయడం జరిగినది.

సామాజిక మాధ్యమాల ద్వారా అనగా ఎలక్ట్రానిక్ మీడియా వంటి వాటి ద్వారా ఒక కోటి 46 లక్షల మంది వరకు సందేశంను చేరవేయడం జరిగినది. ఆ దేశ పౌరుల అంచనా ప్రకారం ఒక స్థాయిలో చెప్పదలచినచో అన్ని రకాల సాధనాలతో సుమారు ఆరు కోట్ల ప్రజల వరకు జమాఅత్ సందేశం చేరినది.. (అల్ హంద్ లిల్లాహ్)

ఇది కేవలం అల్లాహ్ తాలా కృపవలనే సాధ్యమైనది. ఈ కృపానుసారమును గౌరవించవలెను. దీనిని కాపాడుకోవలెను. ప్రత్యేకించి కెనడా అహ్మదీయులు ఈ అంశం వైపు శ్రద్ధను చూపవలెను. ఫలితముగా అల్లాహ్ తాలా అనుగ్ర హములను అధికముగా పొందవచ్చును. ఇస్లాం మరియు అహ్మదియ్య సందేశం ఇతరులకు చేరునట్లు మన కార్యములను ఎంచుకోవలెను. ఏకేశ్వరోపాసానంను ప్రపంచములో వ్యాపింప జేయు సంకల్పం మనలో ఉండాలి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జెండాను ప్రపంచములో ఎగరవేయు సంకల్పమును మనము కల్గి యుండాలి. ఈ సంకల్పము ఉన్నప్పడే మన అన్ని కార్యములలో అల్లాహ్ తాలా శుభములను అందించును. అల్లాహ్ తాలా మనందరికి ఈ భాగ్యమును కల్పించు గాకా! (ఆమీన్)

పీస్ విలేజ్ మరియు అబోడ్ అఫ్ పీస్ అనే రెండు ప్రాంతాలలో 99% కన్న అధికముగా అహ్మదీయులే ఉన్నారు. కావున ఆ ఇరు ప్రాంతాల అహ్మదీయులకు తెల్పనది ఏమనగా అచట అహ్మదీయ్య వాతవరణంను నెలకొల్పుటకు ప్రయత్నించగలరు. అంతేగా క ఇస్లామీయ బోధనలకు అనుగుణంగా తమ జీవనం కొనసాగించుటకు ప్రయత్నించగలరు. నేను మీ మధ్యలో ఉన్నప్పడు మీరు నాపై చూపిన ప్రేమాభిమానాలలో ఇంకా వృధ్ధి చెందగలరు, చెందుతూ ఉండాలి. అల్లాహ్ తాలాతో అనుబంధమును ఏర్పర్చకోవాలనే, అతనిని ఆరాదించుటలో అలసత్వంను ప్రదర్శించరాదని గ్రహిస్తూ తమ జీవిత ఆశయాన్ని మర్చిపోకూడదు. అల్లాహ్ తాలా వారికి, మీకు , నాకు, మనందరికి ఈ అవకాశం కల్పించుగాకా! (ఆమీన్)

# జుమా ప్రసంగము

విజ్ఞాన పరంగా ఇతరులను ప్రభావితం చేయడమే మన లక్ష్యము కాకూడదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి లక్ష్యమును సాధించుటకు మనము పవిత్ర ఖురాన్ ఆదేశాలను అనుసరిస్తూ తమ ఆచరణల ద్వారా కూడ ఇతరులకు ఆదర్శంగా నిలువవలెను. మనము జాతీయ స్థాయిలో అధికారికముగా పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాలను ఆచరించి ఇతరులకు ఆదర్శముగా నిలుచుటకు మన వద్ద ఎలాంటి రాజ్యములు లేవు. ఇన్షా అల్లాహు తాలా రాజ్యములు లభించినప్పుడు అంతర్జాతీయ్య స్థాయిలో తమ ఆచరణల ద్వారా ఇతరులకు మార్గదర్శకులుగా తప్పక నిలుబడుటకు ప్రయత్నించాలి. కాని ప్రస్థుతం జమాఅత్ పరంగా, సమాజ పరంగా తప్పకుండా మనము మన ఆదేశాలను నెలకొల్పుటకు ప్రయత్నించాలి.

తమ న్యాసముల హక్కులను చెల్లించు నీతి, నిజాయితీల ఈ ప్రామాణికములపై నిలుచుచు ఈ న్యాయ గొప్ప ప్రామాణికములను పొందుచున్నామా? లేదా? అని ప్రతి అహ్మదీ , ప్రత్యేకముగా పదవి దారులు గమనించుకోవలసిన అవసరమున్నది. కొందరు పదవి దారుల గూర్చి, వారు ఎన్నుకోబడిన పదవి దారులు కానప్పటికి వారికి కొన్ని బాధ్యతలు అప్పగించినందున వారు న్యాయము పాటించడం లేదని ఫిర్యాదులు అందినవి.

ప్రజా సమస్యలపై స్పందించుటకు జనరల్ సెక్రటరి శాఖ కూడ గలదు. జనరల్ సెక్రటరి కార్యలయములో పని చేయువారందరు వచ్చిపోయే వారితో గౌరవంగా ప్రవర్తించాలి. తెలిసిన వారితో, మిత్రులతో ఒకరకముగా ప్రవర్తించి, తెలియని వారితో, సత్సంబంధాలు సరిగా లేని వారితో మరో రకముగా ప్రవర్తించ కూడదు. అదే విధముగా ప్రజాసమస్యలపై స్పందించు ఇతర శాఖల పదవి దారులు తమ కార్యములలో పని చేయువారు ప్రజల పట్ల ఏ విధముగా ప్రవర్తిస్తున్నారో అనుక్షణం గమనించవలెను.

నేడు ప్రంచములో స్వచ్ఛమైన జమాఅత్ కేవలం అహ్మదియ్యా జమాఅత్ మాత్రమే ఉన్నది. ఈ జమాఅత్ ప్రపంచమంతయు ఒకే నామముతో పిలువ బడుచున్నది. ఈ జమాఅత్ కాకుండా మరేది కూడ ప్రపంచములో ఒకే నామముతో పిలువబడడం లేదు. కావున ఈ జమాఅత్‌తో అనుసంధానం కావడం. జమాఅత్ సభ్యుడిగా మారడం వలనే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మెరకు స్వచ్ఛమైన ముస్లింలుగా మారగలరు.

సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్
**క్రీ.శ. 25 నవంబర్ 2016 ( 25 నభువ్వత్ 1395 హి.షు) తేదీన లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا كُوْنُوْا قَوّٰمِيْنَ بِالْقِسْطِ شُهَدَآءَ لِلّٰهِ وَلَوْ عَلٰۤى اَنْفُسِكُمْ اَوِ الْوَالِدَيْنِ وَالْاَقْرَبِيْنَ ۚ اِنْ يَّكُنْ غَنِيًّا اَوْ فَقِيْرًا فَاللّٰهُ اَوْلٰى بِهِمَا ۟ فَلَا تَتَّبِعُوا الْهَوٰۤى اَنْ تَعْدِلُوْا ۚ وَاِنْ تَلْوٗۤا اَوْ تُعْرِضُوْا فَاِنَّ اللّٰهَ كَانَ بِمَا تَعْمَلُوْنَ خَبِيْرًا ○ (النساء:136)

ఓ విశ్వాసులారా! మీకు, మీ తల్లిదండ్రులకు, మీ బందు మిత్రులకు విరుద్ధముగా నైన పరిపూర్ణముగా న్యాయమును పాటింపుము. అల్లాహ్ సాక్ష్యులుగా ఉండుము. ఎవరిని ఉద్దేశించి సాక్ష్యము నివ్వబడినదో వారు ధనికులైనను, పేదవారైనను వారి ఇరువురి ఉత్తమ హితోషి అల్లాహ్. మీరు తుచ్ఛ కోరికలను అనుసరిస్తున్నంత వరకు మీరు న్యాయ సమ్మతముగా ప్రవర్తించలేరు. మీరు సాక్ష్యమును దాచి సత్య ప్రకటణకు అవరోధము కల్గించినచో మీరు చేయుచున్నదంతయు అల్లాహ్‌కు నిశ్చయముగా తెలుసునని గ్రహించుము.

ఇస్లామీయ బోధనలలో ప్రపంచ సమస్యలకు పరిష్కారములు గలవని మనము ప్రపంచమునకు తెలుపుచున్నాము. ఇందుకు ఆధారముగా పవిత్ర ఖురాన్ బోధనలను ప్రవేశ పెడుతాము. నేటి సమస్యలకు మీరు ఏ పరిష్కారమును చూపుచున్నారని కెనడాలో ఒక జర్నలిస్ట్ నన్ను ప్రశ్నించెను. అందుకు నేను అతనికిట్లు సమాధానం తెల్పితిని: ప్రాపంచికులైన మీరు, మీ పెద్ద శక్తులు తమ దృష్టిలో సమస్యలను పరిష్కరించుటకు, ప్రపంచములో శాంతిని స్థాపించుటకు, ఉగ్రవాదమును అరికట్టుటకు మీరు సంపూర్ణ ప్రయత్నము చేసినను సమస్యలు అటులనే ఉన్నవి. మీరు ఆచరించని ఒక ప్రయత్నమే మిగిలి యున్నది. అనగా ఇస్లామీయ బోధనల ప్రకారం దాని పరిష్కారం. దీని గూర్చి మీరు మౌనం పాటిస్తారు. కాని ముస్లిం దేశాలు ఇస్లాం విధానమును ప్రపంచములో ఎలుగెత్తి చాటిన కూడ దురదృష్టం కొద్ది వారు అల్లాహ్ తాలా ఆదేశాలను ఇస్లాం విధానాలను, హజ్రత్ ముమమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చూపిన ఆదర్శమును ముస్లింలు అనుసరించలేక పోయారు. అనుసరించుటకు కూడ ప్రయత్నించడం లేదు. అందువలనే నేడు ప్రపంచ దేశాలలో ముస్లిం దేశాలే అనేక సమస్యలతో సతమతమవుచున్నవి. ఇంతకన్న బాధాకరమైన పరిస్థితి మరొకటి ఏమి యుండును? .

ఏదేని ఆదేశము ఆచరణీయమునకు వాస్తవముగా ఉన్నచో మొదట ముస్లిం దేశాలు తమను తాము సంస్కరించుకొని ప్రపంచములో ఆదర్శముగా నిలువచ్చును కదా! అని ఇప్పటి వరకు ఏ పాత్రికేయుడు నన్ను తిరిగి ప్రశ్నించలేదు. కాని వారి ఆలోచనలలో ఈ ప్రశ్న ఏదో ఒకరోజు తప్పక తలెత్తవచ్చును. అందుకే నేను అధిక శాతం ఇతరుల ముందు ప్రసంగించే సమయంలో ముందుగా ముస్లింల స్థితిగతులను ప్రస్తావించిన పిదప ఆయా దేశాల వారికి ఇస్లామీయ ముఖ చిత్రమును చూపించెదను. అంతేగాకా ముస్లింలు ఆయా ఆదేశాలను పాటించకపోవడమే ఇస్లాం మరియు హజ్రత్ ముహమమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్య నిదర్శనము అని ఇంటర్వ్యూలలో, పాత్రికేయుల ముందు నేను సమాధానం ఇస్తాను. ఎందుకనగా ముస్లింలు ఒకానొక సమయంలో ఇస్లాం బోధనల యధార్థమును విస్మరించి తమ మానసిక కోరికలు, తమ స్వార్థములకు ప్రాధాన్యత నిచ్చెదరని ప్రవక్త (స) ముందే భవిష్యవాణి చేసిరి.

(సేకరణ: అల్ జామితుల్ షుఅయిబుల్ ఈ మాన్, సంపుటి3 , పుట 317-318, హదీసు సంఖ్య 1763)

అట్టి పరిస్థితి ఏర్పడినప్పుడు వారి (స) నిజమైన దాసుడు అవతరించునని కూడ వారు (స) తెల్పిరి. ఈ ప్రస్తావన పవిత్ర ఖురాన్‌లో కూడ గలదు. వారి (అ) అవతరణ కాలపు చిహ్నములు కూడ పవిత్ర ఖుర్ఆన్‌లో ప్రస్తావించబడినవి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఆయా చిహ్నాలను వివరించి తెల్పిరి. అందుకే ఒక అహ్మదీ ఈ పరిస్థితులలో ఇబ్బంది పడకుండా సంతోషించదగ్గ స్థానము ఇది. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లింల స్థితిగతుల గూర్చి , ప్రత్యేకించి ముస్లిం పండితులను గూర్చి చేసిన భవిష్యవాణి ఒక్కొక్క అక్షరం పూర్తి గావడం జరిగినది. ఇందుకు మనము సాక్ష్యముగా నిలిచాము. ఈ విషయమును నేడు అహ్మదీయేతర ముస్లింలు కూడ స్వీకరిస్తున్నారు. అంతేగాకా వారి పండితులకు వ్యతిరేకముగా నినాదాలు కూడ చేస్తున్నారు. మొత్తానికి చిన్న స్వరంతోనే వారు తమ వ్యతిరేకతను ప్రదర్శిస్తున్నారు. కాని అహ్మదీయులమైన మనము హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి

వస్లలం భవిష్యవాణి రెండవ భాగమును పూర్తి చేసిన వారిలో ఉన్నందున అల్లాహ్ తాలా పంపిన అవతార పురుషున్ని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి నిజమైన దాసుడు మసీహ్ మౌవూద్, మహ్దీ మౌవూద్‌ను విశ్వసించినందున మనము ఆనంధముగా ఉన్నాము. వారి (అ) ద్వారనే ఇస్లాం పునరుద్ధరణ కార్యక్రమము ప్రారంభము గావించబడినది. కాని ఈ విషయము మాత్రమే మనకు మన లక్ష్యమును చేర్చుటకు సరిపోవునా?. ఈ ప్రశ్నపై మనమందరు ఆలోచించవలసిన అవసరము ఎంతైన గలదు.

నేను పఠించిన సూక్తులను నేను నా అనేక ప్రసంగాలలో ఇతరుల ముందు వినిపిస్తున్నాను. ఇస్లాం న్యాయము, నీతిని స్థాపించాలని తెలుపుచు అందుకు తగిన ప్రామాణికమును కూడ ఈ సూక్తిలో పేర్కొన్నది. అనేకులు ఈ విషయమును తెలుసుకొని ప్రభావితులగుతుంటారు. తమ అభిప్రాయాలలో కూడ ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ ఉంటారు. కాని విజ్ఞాన పరంగా ఇతరులను ప్రభావితం చేయడమే మన లక్ష్యము కాకూడదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి లక్ష్యమును సాధించుటకు మనము పవిత్ర ఖురాన్ ఆదేశాలను అనుసరిస్తూ తమ ఆచరణల ద్వారా కూడ ఇతరులకు ఆదర్శంగా నిలువవలెను. మనము జాతీయ స్థాయిలో అధికారికముగా పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాలను ఆచరించి ఇతరులకు ఆదర్శముగా నిలుచుటకు మన వద్ద ఎలాంటి రాజ్యములు లేవు. ఇన్షా అల్లాహు తాలా రాజ్యములు లభించినప్పడు అంతర్జాతీయ్య స్థాయిలో తమ ఆచరణల ద్వారా ఇతరులకు మార్గదర్శకులుగా తప్పక నిలుబడుటకు ప్రయత్నించాలి. కాని ప్రస్థుతం జమాఅత్ పరంగా, సమాజ పరంగా తప్పకుండా మనము మన ఆదేశాలను నెలకొల్పుటకు ప్రయత్నించాలి.

మీకు రాజ్యాధికారములు లేకున్నను మీకు ఒక జమాఅత్ వ్యవస్థ గలదు. మీరందరు ఒకే జమాఅత్‌కు చెందిన వారు. మీరు ఒకే సంజ్ఞతో నిలుచెదరు, ఒకే సంజ్ఞతో కూర్చుంటారని వాగ్దానము చేస్తుంటారు కదా, మరి మీలో పరస్పర సామాజిక, ఆర్థిక కార్యకలాపాలు కొనసాగుతుంటాయి కదా, అలాంటి పరిస్థితిలో మీరు నీతి, నిజాయితితో కార్యకలాపాలు కొనసాగిస్తున్నారా? అని ప్రపంచీకులు మనలను ప్రశ్నించవచ్చును.

అల్లాహ్ తాలా ఈ సూక్తి ప్రరంభములో ఒక చోట "ఖిస్త్" అనే పదమును ఉపయోగించినాడు. మరొక చోట " అదల్" అనే పదమును వాడినాడు. వాటి అర్థం సమానత్వం, సంపూర్ణ న్యాయము, ఉన్నత ప్రవర్తనల ప్రామాణికము. ఏ పక్షపాతము లేకుండా పూర్తిగా స్వచ్ఛముగా యుండుట, ఎలాంటి ఒత్తిడికి గురి గాకుండా తమ కర్తవ్యమును నిర్వహించుట. ఈ విషయాలను దృష్టియందుంచుకొని మనము మన సమస్యలను అధిగమించుచున్నామా? అని మనలోని ప్రతి ఒక్కరు తమను తాము ప్రశ్నించుకోవలసిన అవసరము ఎంతైన గలదు. ప్రామాణికమును స్థిరపర్చుటకు మనకు మనవే వ్యతిరేకముగా సాక్ష్యము ఇచ్చుకొనుటకు సిద్ధముగా ఉన్నామా?. ఈ ప్రామాణికమును స్థిరపర్చుటకు మనము మన తల్లిదండ్రులకు, సమీప బందువులకు వ్యతిరేకముగా సాక్ష్యము ఇవ్వవలసి వచ్చినచో సాక్ష్యము ఇచ్చుటకు సిద్ధముగా ఉన్నామా? ఇచట సమీప బందువులు అనగా అందరి కన్న ముందు తమ సంతానం, ఈ ప్రామాణికమును స్థాపించుటకు మనము మన కోరికలను త్యజించుటకు సాహసం చేయగలమా?, వాటిని ఆచరణలో చూపి నిరూపించగలమా? అని పరిశీలించుకోవాలి. ఈ విషయాలన్ని సాధారణమైనవి కావు. నేటి కాలంలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహివస్లలం గారి సత్య దాసుడు ఈ ప్రామాణికమును స్థిరపర్చి మనకు ఆదర్శముగా నిలిచిరి. అందుకు తగిన కథనము ఒకటి ఇట్లు గలదు: వీరి(అ) తండ్రి గారు ఖాదియాన్‌కు చెందిన భూస్వాములలో ఒకరు. ఒకసారి ఖాదియాన్‌కు చెందిన చిన్న కారు, సన్న కారు రైతులతో తమ వంశస్థులకు ఒక వాజ్యము మొదలయ్యేను. ఆ వాజ్యములో తమ వంశస్థులకు ఆర్థికంగా నష్టము వాటిల్లునని తెలిసిన కూడ దానిని లెక్క చేయకుండా న్యాయమును గెలిపించుట కొరకు ఆ చిన్న కారు, సన్న కారు రైతుల పక్షమున సాక్ష్యము నిచ్చిరి. ఆ రైతులకు కూడ వారు (అ) ఆ వంశమునకు చెందినవారేనని, ఆ ఆస్థిలో వారి(అ) కూడ వాట ఉందని తెలిసినా వారి (అ) సాక్ష్యమును అనుసరించే తుది తీర్పు ఇవ్వవలెనని వారందరు న్యాయమూర్తిని కోరడం జరిగినది. ఎందుకనగా వారు (అ) ఎల్లప్పడు నీతి , నిజాయితోనే సాక్ష్యమిస్తారని ఆ పేద రైతులకు ఒక గట్టి నమ్మకం ఉండేది. వారు(అ) కూడ న్యాయ పక్షమునే సాక్ష్యమిచ్చిరి.

(సేకరణ: ఖుత్బాతే మహమూద్ పసంఉటి 17, పుట 542-543)

తమను విశ్వసించు వారిలో కూడ ఈ ప్రామాణికమును వారు (అ) స్థిరపరచదలచిరి. పవిత్ర ఖురాన్ ఆదేశములను పాటించుచు, సత్కార్యముల ఉన్నత ప్రామాణికమును స్థాపించాలని తమను విశ్వసించే వారి పట్ల వారు (అ) ఆశించేవారు. అందుకే పవిత్ర ఖుర్ఆన్ అధికారాన్ని సంపూర్ణముగా స్వీకరించాలని వారు (అ) బైఅత్‌లో మనతో ప్రతిజ్ఞ తీసుకున్నారు. పవిత్ర ఖురాన్‌లో మరొక చోట ఇట్లు తెలిపెను: " వలా యజిరి మన్నకుం షన ఆను ఖౌమిన్ అలా అల్లా త ఆదిలూ, ఈ దిలూ హువ అక్రబూ లలిత్తక్వా " (మా ఆయిదా: 9) అనగా ఒక జాతి పట్ల మీకు శత్రుత్వము ఉన్నను దాని వలన మీరు ఆ జాతికి అన్యాయము చేయకుందురు గాకా!, న్యాయము చేయుము. అది ధర్మమునకు అత్యంత సమీపము. ఈ అంశంను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: " శత్రువు పట్ల ఆగ్రహం వ్యక్తం చేయడం చాలా సులువు. కాని ఆ శత్రువు హక్కులను కాపాడడం, మరియు వాజ్యముల సమయంలో నిజాయితి, న్యాయాన్ని వీడకుండా కాపాడడం చాలా కష్టమైన కార్యము. ఇది కేవలం సంపూర్ణ మానవులకే సాధ్యము. అనేకులు తమ శత్రువులతో ప్రేమతో వ్యవహరిస్తూ ప్రేమ పూర్వకమైన పలుకులు పలుకుచు ఉంటారు, కాని వారి హక్కులను అపహరిస్తారు. ఒక సోదరుడు మరొక సోదరుడిని అభిమానిస్తాడు, ఆ అభిమానపు ముసుగులో అతని హక్కులను అణిచివేయును.

( నూరుల్ ఖుర్ఆన్ సంపూటి 2, రూహాని ఖజాయిన్ సంపుటి 7, పుట 409-410)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమను విశ్వసించు జమాఅత్ సభ్యులందరు ఆయా ప్రామాణికములో ఉన్నత స్థానము అదిరోహించాలని వారి ఆచరనలన్నియు పవిత్ర ఖురాఆన్ ఆదేశాలకు అనుగుణంగా ఉండాలని ఆశించిరి. కావున హక్కులనగా అణగదొక్కి, అన్యాయముతో వ్యవహరించే వారిలో చేరకుము. ఒకవేళ తీర్పునిచ్చు అధికారము లభించినచో బంధములన్నింటిని వీడి తీర్పును ఇవ్వవలెను. ఆ తీర్పుతో తమకే స్వయముగా నష్టము కల్గుచున్నచో లేదా తమ తల్లిదండ్రులకు, సమీప బందువులకు , తమ సంతానానికి నష్టము కల్గ చున్నను న్యాయమును దృష్టి యందుంచు కొని న్యాయము ఉన్నత ప్రామాణికమును పాటించవలెను, ఈ ఉదాహరణలను మనము పరస్పరము స్థాపించినప్పడే మేము మాలో ఈ మార్పును కల్గించుకొని ఇస్లాం బోధలను అనుసరించి శత్రువులతో కూడ న్యాయముగా వ్యవహరించు సాహసం కల్గియున్నామని మనము ప్రపంచమునకు తెలుపవచ్చును. అంతేగాకా తమకు వ్యతిరేకమైనను, తమ తల్లిదండ్రుల వ్యతిరేకతను, తమ పిల్లలు, తమ ఇతర సమీప బందువులకు విరుద్ధమైనను, నిజమైన సాక్ష్యమునే ఇచ్చెదము. ఈ ఆదర్శములను ఎందుకు నిల్పుచున్నాము అనగా మేము భవిష్యత్తులో ప్రపంచమునకు మార్గదర్శనము చేయవలసి యున్నది. ఈ ఆదర్శములు లేనిచో మనము అల్లాహ్ తాలా ఆదేశముల నుండి దూరమై తమ ప్రతిజ్ఞల పట్ల అవినీతితో వ్యవహరించు వారమగుదుము. "

తమ న్యాసముల హక్కులను చెల్లించు నీతి, నిజాయితీల ఈ ప్రామాణికములపై నిలుచుచు ఈ న్యాయ గొప్ప ప్రామాణికములను పొందుచున్నామా? లేదా? అని ప్రతి అహ్మదీ , ప్రత్యేకముగా పదవి దారులు గమణించుకోవలసిన అవసరమున్నదని ఈ సందర్భమున నేను మరొకసారి గుర్తు చేయుచున్నాను.

నేను పర్యటించిన కెనడాలో కూడ కొందరు పదవి దారుల గూర్చి, వారు ఎన్నుకోబడిన పదవి దారులు కానప్పటికి వారికి కొన్ని బాధ్యతలు అప్పగించినందున వారు న్యాయము పాటించడం లేదని ఫిర్యాదులు అందినవి. కొందరు వారి సన్నిహితుల పక్షములో తీర్పునిచ్చుటకు మ్రొగ్గుచూపుచున్నారు లేదా తీర్పునిస్తున్నారు. వాస్తవానికి ఇరువురిలో ఒకరి పక్షములోనే తీర్పు వెలువడును, మరొకరి పక్షములో వ్యతిరేక తీర్పు వెలువడును. ఇది సాధారణ విషయమే. కాని ఇరు పక్షముల వారు మా వాదనలను మేము వినిపించాము. మా వాదనలు విన్న తరువాత వారు వారి వివేకానుసారము తీర్పునిచ్చారని సంతృప్తి చెందాలి. ప్రజా సమస్యలను పట్టించుకునే శాఖలలో ఒకటి దారుల్ ఖజఅ. ఈ శాఖ ప్రజలలో తలెత్తే సమస్యలను పరిష్కరిస్తూ తీర్పునిచ్చును. అదే విధముగా ఉ

మూరే ఆమా శాఖ కూడ ప్రజా సమస్యలను పరిష్కరించుటలో ఆజుమాయిషి చేపట్టును. అదే విధముగా శిక్షణ శాఖ , సంస్కరణ శాఖ, కొన్ని సందర్భాలలో కొన్ని విషయాలను కూలంకషంగా అధ్యాయణం చేయుటకు కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఆ కమిటీ కూడ కొన్ని సందర్భాలలో ఇరు వర్గాల వారి వాదనలను వింటుంది. ఇలా అన్ని శాఖల వారు, అన్ని విధాలుగా ఆలోచించి, గమణించి, గ్రహించి తుది నిర్ణయములను తీసుకోవలెను. సరైన నిర్ణయము తీసుకొను అనుగ్రహము లభించాలని అల్లాహ్ తాలాతో దుఆ చేయవలెను. తుది తీర్పు వెలువడించుటకు పూర్వం తప్పకుండా దుఆ చేయవలెను. కొందరు నఫిల్ నమాజ్ సల్పనంత వరకు తుది తీర్పును వెల్లడించరు. కాని మరి కొందరు ఎంతో నిర్లక్ష్యముతో లేదా స్వహాభిప్రాయము మేరకు తుది తీర్పును వెల్లడించెదరు.

అదే విధముగా ప్రజా సమస్యలపై స్పందించుటకు జనరల్ సెక్రటరి శాఖ కూడ గలదు. జనరల్ సెక్రటరి కార్యలయములో పని చేయువారందరు వచ్చిపోయే వారితో గౌరవంగా ప్రవర్తించాలి. తెలిసిన వారితో, మిత్రులతో ఒకరకముగా ప్రవర్తించి, తెలియని వారితో, సత్సంబంధాలు సరిగా లేని వారితో మరో రకముగా ప్రవర్తించ కూడదు. అదే విధముగా ప్రజాసమస్యలపై స్పందించు ఇతర శాఖల పదవి దారులు తమ కార్యములలో పని చేయువారు ప్రజల పట్ల ఏ విధముగా ప్రవర్తిస్తున్నారో అనుక్షణం గమనించవలెను. సేవకులకు అప్పగించబడిన న్యాసము ఇది. ఎవరైన బాధ్యతలు అప్పగించు సమయంలో వారితో " నేను ఉన్నా కార్య నిర్వహణలో నా శక్తి సామర్థ్యములన్నింటిని వెచ్చించి, న్యాయ ప్రామాణికముపై నిలుస్తూ స్వచ్ఛమైన సేవలందిస్తాను " అని ప్రత్యక్షముగా ప్రతిజ్ఞ తీసుకోనప్పటికి వారు బాధ్యతలను చేపట్టినప్పుడు పరోక్షంగా వారి నుండి ఆ ప్రతిజ్ఞను తీసుకున్నారని పదవి దారులు భావించుకోవాలి. అంతే గాకా ఆయా బాధ్యతలను వారు కేవలం అల్లాహ్ ప్రీతిని పొందుటకు మాత్రమే స్వీకరించాలి. సాధారణముగా ప్రతి విశ్వాసి తమ న్యాసములను, తమ ప్రతిజ్ఞలను నెరవేర్చుటకు ప్రయత్నించాలి. ఈ అంశాలను అల్లాహ్ తాలా పవిత్ర ఖురాన్‌లో ఈ విధముగా తెల్పినాడు : " వ్లజీన హుం లి అమానాతి వ అహది హిం రావూన్" (అల్ మోమినూన్:9) అనగా తమ న్యాసములను ప్రతిజ్ఞలను ఎల్లప్పడు జ్ఞప్తి యందుంచుకొను వారే సరైన విశ్వాసులు, కాని అల్లాహ్ ప్రీతి కోసం సేవలందించు వారు లేదా అల్లాహ్ తాలా ప్రీతి కోసం మేము సేవలందించు చున్నామని ప్రకటించు వారు ఎవరికైతే ప్రత్యేక బాధ్యతలను అప్పగించడం జరుగుతుందో వారందరు ఒక్కసాధారణ విశ్వాసి కన్న ఎన్నో రెట్లు అధికముగా తమ బాధ్యతలను నెరవేర్చుటకు అప్రమత్రముగా ఉండాలి.

ఇచట ప్రస్తావించవలసిన మరొక విషయం ఏమిటనగా కేవలం కేంద్రస్థాయి పదవి దారులనే గాకా సదర్లు, వారి కార్యవర్గ సభ్యులను ఉద్దేశించి కూడా నేను మాట్లాడుచున్నాను. వారందరు న్యాయ ఆశయాలను పూర్తి చేయుచున్నారా? లేదా? అని ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఈ ఫిర్యాదులు కెనడా, జర్మని, ఇంగ్లాండ్ మరియు ఇతర దేశాల నుండి కూడ అందుచున్నవి. కావున అన్ని దేశాల వారు తమ తమ నడవడికను చక్కదిద్దుకోవలసిన అవసరం ఎంతైన గలదు. లేనిచో న్యాయ ఆశయాలను పూర్తి చేయక న్యాసము, పదవుల పట్ల నిర్లక్ష్యము వహించడమే గాకా అవినీతికి పాల్పడుచున్న వారగుదురు. అన్యాయవర్తులను తాను ఇష్టపడడని అల్లాహ్ తాలా తెలుపెను. సేవ చేసి పుణ్యము పొందుటకు బదులు, అన్యాయము చేసి లేదా అహంకారమును ప్రదర్శించి అల్లాహ్ తాలా ఆగ్రహమునకు గురి అవుచుందురు. అందుకే ఎక్కడైన పొరపాట్లు జరిగినచో ఆ పొరపాట్లను కప్పి పుచ్చుటకు ఇతర సాకులను అన్వేషించుటకు బదులు తమ తప్పిదమును తెలుసుకొని పశ్చాత్తాపము పడుచు తమను తాము సంస్కరించుకొనుటకు ప్రయత్నించాలి. అంతేగాకా అల్లాహ్ తాలా తెల్పిన సూత్రముల మేరకు న్యాయ ఆశయాలను పూర్తి చేయుచున్నామా? లేదా? అని, అదే విధముగా మన సన్నిహితులతో సత్తువర్తనతో వ్యవహరిస్తున్నామా? లేదా? అని మన పదవిదారులందరు పరిశీలించు కోవలెను. కేవలం సదర్లుగా, అమీర్లుగా, సెక్రటెరీగా ఎన్నుకోబడడం నిష్ప్రయోజనం మాత్రమే అగును. ఈ పదవులు ఎవరి క్షమాపణకు పనికి రావు. మరియు ఈ పై పదవులను స్వీకరించి వారు అల్లాహ్ తాలాపై గాని, లేదా జమాఅత్‌పై గాని ఎలాంటి ఉపకారం చేయడం లేదు. ఒకవేళ అల్లాహ్ తాలా ఆశించిన విధముగా వీరు తమ న్యాసముల, పదవుల హక్కులు చెల్లించనిచో ఎలాంటి ప్రయోజనము చేకూరదు. కావున ప్రతి తీర్పులో న్యాయ ఆశయములను పూర్తిగా విచారించవలెను. అంతేగాకా నిస్వార్థముగా పదవి దారులందరు అల్లాహ్ ప్రీతి కోసం పని చేయవలెను. ఒకవేళ ఏదేని విషయంలో తప్పడు తీర్పు ఇచ్చినట్లు తెలిసినచో నేను ముందు తెల్పినట్లు తమ తప్పను స్వీకరిస్తూ ఆ తీర్పును సరిచేయవలెను. తమ ప్రవర్తలను కూడ చక్కదిద్దుకోవలెను. అంతేగాకా " ఖూలూ లిన్నాసి హుస్నా" అనగా ప్రజలతో సత్తువర్తనతో, సున్నిత స్వభావంతో వ్యవహరించాలనే అల్లాహ్ ఆదేశమును గుర్తుంచుకొనుము.

నేను తెల్పినట్లుగా ప్రంచములోని అన్ని దేశాలలో గల పదవి దారులు ఆత్మపరిశీలన చేసుకోవలసిన అవసరము గలదు. నేను కెనడా వారి నామము తీసుకున్నందున హితోపదేశములన్నియు కెనడా వారికే అని భావించకూడదు. ఎందుకనగా అచటి స్థానిక ప్రజలలో, ముస్లిమేతరులలో జమాఅత్ పరిచయము అధికముగా గలదు. నా పర్యటణ తరువాత కెనడాలో సుమారు అందరికి జమాఅత్‌ను గూర్చిన పరిచయం ఏర్పడినది. ఈ విధముగా మనము మనవారి దృష్టిలో, ఇతరుల దృష్టిలో ఉన్నాము. కావున అన్ని విషయాలలో మనము మన ఉదాహరణలను నెలకొల్పవలసిన అవసరం గలదు. మన పదవి దారులందరు ప్రత్యేకించి, అహ్మదీయులందరు సాధారణముగా ప్రపంచము ముందు ఆదర్శముగా నిలువ వలెను. ప్రాపంచీకులు అల్లకల్లోల స్థితులకు, ఉరుకులు పరుగులు, హక్కులను హరించుటలో ఉదాహరణగా నిలిచినచో, జమాఅత్ సభ్యులందరు న్యాయమును చెల్లించు విషయంలో, హక్కులను చెల్లించు విషయంలో ప్రపంచమునకు ఆదర్శవంతముగా నిలువవలెను. ఈ ఉదాహరణలతోనే అహ్మదియ్య జమాఅత్ ఎలాంటిదో ప్రపంచమునకు అర్థము అవుతుంది. ప్రతి సభ్యుడు ఒక ఆదర్శవంతుడు కావలెను.

ఈ బాధ్యత కేవలం పదవి దారులదే కాదని జమాఅత్ సభ్యులందరు గుర్తుంచుకోవాలి. ప్రతి అహ్మదీయుడు బాధ్యుడు పరస్పర వ్యవహారములలో ఆదర్శవంతమైన ఉదాహరణను నెలకొల్పుట, న్యాయ ఆశయములను పూర్తి చేయుట తమ ప్రవర్తనలలో ఉన్నత ప్రామాణికమునకు చేరుట అహ్మదీయుని బాధ్యత. పరస్పర సమస్యలలో సంపూర్ణముగా పక్షపాతము నుండి దూరముండుము. ఏ ఒక్కరి వైపు మ్రొగ్గు చూపకూడదు. అహ్మదీయుని సాక్ష్యము అతని నిజాయితి పరంగా ఒక ఉదాహరణగా నిలువలెను. ఒకవేళ అహ్మదీయుడు సాక్ష్యమిచ్చినచో దానికి చాలెంజ్ చేయలేమని ప్రపంచీకులు అంగీకరించాలి. ఎందుకనగా వారి సాక్ష్యము న్యాయ ఉన్నత ప్రామాణికమునకు చేరుకున్నది. మనము ఈ స్థాయికి చేరుకున్నచో మన ఉపన్యాసములలో, మన ప్రచారములలో మనము సత్యవంతులమని, లేనిచో ఇతరుల వలె మనము కూడ సాధరణ మానవుల వలే గుర్తించబడుదుము.

మన బైఅత్ ప్రతిజ్ఞలో సకల పాపముల నుండి దూరముండెదమని మనము ప్రతిజ్ఞ చేసినామని ప్రతి అహ్మదీ గుర్తుంచుకోవలెను. ప్రతిజ్ఞను నెరవేర్చకపోవడం, ఉద్దేశ పూర్వకముగా దానిని ఆచరించక పోవడం అవినీతి అనబడును. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వస్లలం ఒక నిజమైన విశ్వాసి లక్షణములను తెల్పుచూ ఇట్లనిరి. ఒక వ్యక్తి హృదయంలో విశ్వాసము, అవిశ్వాసము, సత్యము, అసత్యము ఎన్నడు ఏకం కాలేవు.

( మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 3, పుట 320, హదీసు 8577)

మరొక హదీసులో వారు (స) ఈ విధముగా తెల్పిరి: హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించిరి. మూడు విషయాలలో ముస్లిం హృదయము అన్యాయమునకు పాల్పడదు. ఆ మూడు విషయములు ఏమిటనగా ఒకటి అల్లాహ్ కార్యములో వినమ్రత, రెండవది ముస్లిం శ్రేయస్సు, మూడవది ముస్లింలతో కలసి మెలసి ఉండడం.

( సునన తిర్మజి, కితాబుల్ ఇల్మా , హదీసు 2658)

ఈ విషయాలను పదవి దారులు, సాధారణ అహ్మదీయులందరు ఎల్లప్పడు గుర్తుంచుకోవలెను. అల్లాహ్ తాలా యొక్క ధార్మిక సేవ చేయడం, న్యాయ ఆశయాలను పూర్తి చేయడం, స్వచ్ఛతతో తమ బాధ్యతలను నెరవేర్చడమే అల్లాహ్ తాలా న్యాసమును చెల్లించడం అవుతుంది. అదే విధముగా ప్రతి వ్యక్తి ఇతరుల హక్కులను నెరవేర్చవలెను. ఈ విధముగా ప్రతి వ్యక్తి ఇతరుల హక్కులను పరస్పరం నెరవేర్చడం ప్రారంభించినచో హక్కుల సాధన కోసం పోరాటాలు

చేయవలసిన అవసరం ఉండదు. నా హక్కు చెల్లించండి అని అడుగుటకు బదులు ప్రతి ఒక్కరు హక్కులు చెల్లించే వారై ఉండెదరు. ఈ లక్షణమునే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక స్వచ్ఛమైన విశ్వాసి చిహ్నమని కొనియాడిరి. అదే విధముగా ముస్లిం సమాజంతోనే కలసి మెలసి ఉండడం వలనే స్వచ్ఛమైన ముస్లింగా తీర్చి దిద్దబడుతారని అహ్మదీయులందరు గుర్తుంచుకోవాలి.

నేడు ప్రంచములో స్వచ్ఛమైన జమాఅత్ కేవలం అహ్మదియ్యా జమాఅత్ మాత్రమే ఉన్నది. ఈ జమాఅత్ ప్రపంచమంతయు ఒకే నామముతో పిలువ బడుచున్నది. ఈ జమాఅత్ కాకుండా మరేది కూడ ప్రపంచములో ఒకే నామముతో పిలువబడడం లేదు. కావున ఈ జమాఅత్‌తో అనుసంధానం కావడం. జమాఅత్ సభ్యుడిగా మారడం వలనే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మెరకు స్వచ్ఛమైన ముస్లింలుగా మారగలరు. ఈ శుభ పరిణామముపై అహ్మదీయులు ఎన్ని కృతజ్ఞతలు తెల్పుకున్నా కూడ తక్కువే అగును. కావున జమాఅత్ వ్యవస్థతో మరియు ఖిలాఫత్ పరంపర పట్ల సంపూర్ణముగా విధేయతను చూపడమే స్వచ్ఛమైన కృతజ్ఞత అనబడును. అల్లాహ్ తాలా అహ్మదీయులందరికి ఈ విధముగా స్వచ్ఛమైన కృతజ్ఞతను తెలుపుకొను అవకాశంను కల్పించు గాకా!. అహ్మదీయులందరు న్యాయ ఆశయములను పూర్తి చేయు అవకాశమును కల్పించును గాకా!. ఎప్పుడు సాక్ష్యము చెప్పవలసి వచ్చినను అందులో న్యాయ ప్రామాణికము తగ్గకుండా ఉండును గాకా!. జమాఅత్ పదవిదారులందరు తమ తమ బాధ్యతలను గుర్తించి తమ బాధ్యతలను, తమ వాగ్దానములను నెరవేర్చువారగుదురు గాకా!. తమ బాధ్యతలన్నియు న్యాయ సమ్మతముగా నెరవేర్చు వారగుదురు గాకా!. అవకాశము లభించినప్పడు మనము ప్రపంచములో న్యాయ ఆశయమును పూర్తి చేసి చూపించు వారమగుటకు మన సంతానంలో కూడా ఈ సుందరమైన ఇస్లాం బోధనలు కొనసాగును గాకా!. ఆ న్యాయ ఆశయము హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి (స) స్వచ్ఛమైన దాసుడు స్థాపించిన, మరియు తమను విశ్వసించు వారిలో కూడ ఉండాలని ఆశించిన ప్రామాణికపు స్థాయికి అల్లాహ్ తాలా మనందరిని చేర్చును గాకా! (ఆమీన్).

జుమా నమాజ్ తదుపరి నేను కొన్ని పరోక్ష జనాజ నమాజ్‌లను చదువించెదను. ప్రథమ జనాజ నమాజ్ గౌ॥ అద్‌నాన్ ముహమ్మద్ కిర్‌దియా గారిది. వారు సిరియాలోని హలబ్ ప్రాంత నివాసులు. 2013లో ఒక ఉగ్రవాద సంస్థ వారిని అపహరించి ఆ తరువాత వారిని హతమార్చినది. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. సిరియాలోని హలబ్ ప్రాంతములో 1971లో అద్‌నాన్ గారు జన్మించిరి. 2003లో ఖాతున్ తమాజిర్ గారితో వారి వివాహం జరిగినది. అద్‌నాన్ గారి మామ గారు యాసిన్ షరీఫ్ గారు 2007లో బైఅత్ చేసి జమాఅత్‌లో చేరిరి. ఆ తరువాత వారి ప్రచారం వలన వారి కుమారులు, వారి కుమార్తె తమాజిర్ గారు కూడ అహ్మదియ్యత్ యొక్క స్వచ్ఛతను అంగీకరించిరి. ఆ విధముగా అద్‌నాన్ గారి కుటుంబములో జమాఅత్‌ను గూర్చిన చర్చ ప్రారంభమైనది. కాని అద్‌నాన్ గారు చదువుకున్న వారు కాదు. అధికముగా మౌల్వీలను అనుసరించేవారు. 2010లో వారి శ్రీమతి బైఅత్ చేసినప్పడు మౌల్వీలు రెచ్చగొట్టడం వలన వారు తమ భార్యను ఒకవేళ నీవు ఎం.టి.ఏ తిలకించిన, అహ్మదియ్యత్‌ను గూర్చి చర్చించిన నీకు విడాకులు ఇచ్చెదనని భయపెట్టేవారు. అందుకు వారి మామ గారు వారికి పవిత్ర ఖురాన్ మరియు సున్నత్‌ల ప్రకారం వారికి నచ్చజెప్పినచో వారు నిశబ్ధమును పాటించేవారు. కాని మౌల్వీల వద్దకు వెళ్లగానే ఆ విషయాలన్ని మరిచిపోయేవారు. 2011నాటి ఒక ఘటనను తెల్పుచూ వారి మామ గారు ఇట్లనిరి. నేను నా కుమార్తె అనగా అద్‌నాన్ గారి భార్య ఇరువురము పవిత్ర ఖుర్‌ఆన్ పారాయణం చేయుచుండగా అద్‌నాన్ తన పనిని ముగించుకొని ఇంటికి అకస్మాత్తుగా వచ్చిరి. మేము పారాయణం చేయుచుండగా కొనసాగించండి. నేను మీ విశ్లేషణను వినాలనుకున్నానని తెలిపెను. ఆ సమయంలో మేము బని ఇస్రాయిల్‌కు చెందిన ఈ సూక్తిని పటించసాగితిమి.

اذ یقولون الظالمون ان تتبعون الا رجلا مسحورا۔

అనగా నీవు ఒక మంత్రగాడిని అనుసరిస్తున్నావని దుర్మార్గులు అందురు. అద్‌నాన్ గారి మామ గారు మరల ఇలా తెల్పిరి: హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మాంత్రికుడని దుర్మార్గులు వారిపై నింద వేయుచున్నారని పవిత్ర ఖుర్‌ఆన్ తెలుపుచున్నదని నేను అద్‌నాన్‌కు తెలుపుచు, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై మాంత్రిక ప్రభావం పడినదని కొందరు ముస్లింలు భావిస్తుంటారు. కాని అహ్మదియ్యా జమాఅత్ మాత్రం ఇలాంటి కథనాలను ఖండించడమే గాకుండా వాటిని ఎట్టి పరిస్థితులలో స్వీకరించదని వివరించాను. అందుకు అద్‌నాన్ గారు వెంటనే తన ఫోన్‌తో మౌల్వీకి ఫోన్ చేసి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై మాంత్రిక ప్రభావం పడినదా అని అలవాటు ప్రకారం ప్రశ్నించెను. అందుకు ఆ మౌల్వీ అవును ప్రభావం చూపినది. అందుకు తగిన ఆధారం బుఖారిలో ఉన్నదని సమాధానం ఇచ్చెను. అందుకు సమాధానముగా అద్‌నాన్ గారు నేను ఒక సాధారణ వ్యక్తిని నా సమీపులు నాపై మాంత్రిక శక్తిని ప్రయోగించిన కూడ నాపై ఎలాంటి ప్రభావం చూపలేదు. అలాంటిది హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వస్లలం అల్లాహ్ తాలా ప్రియమైన వారిలో అత్యున్నత స్థానం పొందిన వారు, అట్టి వారి(స) పై కొందరు సాధారణ వ్యక్తులు మాంత్రిక శక్తులను ప్రయోగించి సఫలము పొందినారని నేను ఎలా నమ్మగలనని వారు వెంటనే ఫోన్ పెట్టివేసిరి. ఈ విషయమును వివరించుచూ వారి శ్రీమతి ఇట్లు తెల్పిరి: కొన్ని రోజులు ఆలోచించిన తరువాత అద్‌నాన్ గారు ఒక రోజు నాతో ఇట్లనిరి. ఉన్నత గుణగణాలను కల్గిన ఉత్తమురాలిగా నా భార్య ఉండాలని నేను కోరుకునే వాడిని. నీవు అహ్మదియ్యత్‌ను స్వీకరించిన నాటి నుండి నీలో ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయి. పిల్లలతో , నా బందువులతో ఎంతో ఆప్యాయతతో, అనురాగంతో వ్యవహరిస్తున్నావు. ఈ ప్రభావం అంతయు కేవలం ఈ శుభప్రధమైన జమాఅత్‌దే. అందుకే నేను కూడ ఈ జమాఅత్‌లో చేరుతానని తెల్పి వారు బైఅత్ చేసి జమాఅత్‌లో చేరిరి. ఆ అమరుని శ్రీమతి మరల ఇట్లు తెల్పినది. జమాఅత్‌కు వ్యతిరేకముగా కార్యకలాపాలు కొనసాగించే ఉగ్రవాద సంస్థలలో అత్యంత కరుడు గట్టిన ఒక సంస్థకు చెందిన వారి మాటలు నన్ను ఎంతగానో బాధించేవి. ఈ విషయాన్ని అద్‌నాన్‌కు తెలుపగా వారిని వారి స్థితిలోనే వదిలివేయుము. వారితో ఎన్నడు వాగ్వివాదము కొనసాగించకుము. వారి గూర్చి దుఆ చేయడమే మన కర్తవ్యమని సమాధానం ఇచ్చేవారు. చివరికి జూన్ 20, 2013లో ఆ ఉగ్రవాదులు అద్‌నాన్ గారిని అపహరించి రెండు నెలల తరువాత వారిని కాల్చి చంపిరి. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వారు వీర మరణం పొందునాటికి వారి వయస్సు సుమారు 42 లేదా 43 వరకు ఉండును. వారి అమరత్వం గూర్చి నాకు పదే పదే స్వప్నములు వస్తుండేవి, కాని అందుకు తగిన ఆధారములు లభించేవి కావు. ఒకరోజు మా వీదికి చెందిన ఒక వ్యక్తి నీవు ఇంకా నీ భర్త కోసం ఎదురుచూస్తున్నావా? అతడు ఇక రాడు. ఎందుకనగా మేమ అతనిని హత మార్చినాము. అహ్మదియ్యత్‌ను వీడమని మేము అతనికి పదే పదే నచ్చజెప్పి చూసాము. కాని అతడు నా తల నరికినా కూడ నేను అహ్మదియ్యత్‌ను వీడనని పట్టుబట్టి కూర్చున్నాడు అందుకే మేము అతనిని హతమార్చినామని తెల్పెను. వారు చాలా రోజుల క్రితమే అమరత్వంను పొందినను ఆ విషయం వారికి కొన్ని రోజుల ముందే తెలిసినది కావున మనము ఇప్పడు వారి జనాజ నమాజ్‌ను చదువెదము.

అమరుని శ్రీమతి మరల ఇలా వ్రాసిరి: అద్‌నాన్ గారు చాలా ఉత్తములు, క్రమము తప్పకుండా నమాజ్‌లు నల్పుటకు ప్రయత్నించేవారు. ఎల్లప్పడు వజూతో ఉండుటకు ప్రయత్నించేవారు. ఎంతో అభిమానించే, ప్రేమించే భర్తగా, తండ్రిగా ఉండేవారు. పిల్లల ధార్మిక శిక్షణ కోసం వారు ఎంతగానో శ్రద్ధ చూపేవారు. అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించేవారు. కరుణామయ దృక్పథంతో ఉండేవారు. క్రమం తప్పకుండా చందా చెల్లించడమే గాకుండా, అందరికన్న అధికముగా చెల్లించాలనే ఉత్సాహం కలవారు. వారి మామ గారు ఇలా తెల్పిరి: వారు అహ్మదియ్యత్‌ను స్వీకరించిన తరువాత వారిలో చాలా మార్పు చోటు చేసుకున్నది. వారి వ్యాన్‌ను వారు జమాఅత్ సభ్యులకు అంకితం చేసిరి. జుమా రోజు వివిధ ప్రాంతాల నుండి అహ్మదీయులను జుమా కోసం తీసుక వచ్చేవారు. జుమా తరువాత మరల తీసుకవెళ్లేవారు. అదే విధముగా మహిళల సమావేశాలకు అహ్మదీ మహిళలను వివిధ ప్రాంతాల నుండి సదర్ మహిళ వారి గృహము వరకు తీసుక వచ్చి, మరల తీసుకొని వెళ్లేవారు.

అహ్మదీయులు వారికి చార్జీలు ఇవ్వగా వారు తిరస్కరించేవారు. ఒకవేళ అధికముగా ఒత్తిడి చేసినచో వారు కేవలం పెట్రోల్ ఖర్చులు మాత్రమే తీసుకునే వారు. అధికముగా చందాలు ఇచ్చేవారు. ఆ చందాల వలనే వారి పనులలో అల్లాహ్ తాలా శుభములను చేకూర్చేవాడని తెలుపేవాడు. అంతేగాకా గతంలో పొత్తులో వ్యాన్‌ను నడుపుకునే వాడిని, కాని అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఈ రోజు నేను స్వయముగా వ్యాన్‌ను నడుపుకో గల్గుచున్నానని తెలుపెవాడు.

వారి మరొక బందువురాలు ఇట్లు తెల్పిరి: బందువులను గౌరవించుటకు వారు చాలా ప్రాధాన్యతను చూపేవారు. అల్లరులు చెలరేగినప్పడు, యుద్ధ వాతవరణం నెలకొని పరిస్థితులు చాలా కష్టతరముగా మారినప్పడు, తినుబండరాలు లభించని సమయంలో, ఒకవేళ లభించిన కూడ ఎంతో ఎక్కువ ధరకు లభించేవి. అలాంటి పరిస్థితులలో అద్‌నాను బందువులందరికి సుదూర ప్రాంతాల నుండి అహార పదార్థాలు తీసుక వచ్చి అందించేవాడు.

అమరుడు తన జ్ఞాపకంగా తన శ్రీమతితో పాటు 5 గురు పిల్లలను వదిలి వెళ్లిరి. వారిలో ఇద్దరు కుమారులు మొదటి భార్య కుమారులు, వారి మొదటి భార్య పరమపదించిన తరువాత, రెండవ వివాహం చేసుకొనగా వారికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె జన్మించెను. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారందరు క్షేమముగా కెనడాకు చేరుకున్నారు.

రెండవ జనజా నమాజ్ గౌ॥ బషీరా బేగం భర్త చౌధరి మంజూర్ అహ్మద్ చీమ దర్వేష్ ఖాదియాన్ గారిది. వీరు నవంబర్ 7, 2016న 93 సంవత్సరాల వయస్సులో కొద్ది పాటి అనారోగ్యము తరువాత పరమపదించిరి. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు 1923 సం॥లో నేటి పాకిస్తాన్ ప్రాంతములో వారు జన్మించిరి. 1944లో చౌదరి మంజూర్ అహ్మద్ గారితో వీరి వివాహం జరిగినది. దేశ విభజన తరువాత చీమా గారు 1947 నవంబర్‌లోనే ఖాదియాన్ రక్షణ కొరకు తమ జీవితంను అంకితము చేసి ఖాదియాన్‌లో ఉండగా, వీరు మాత్రం 1952లో ఖాదియాన్‌కు వచ్చి దర్వేష్ అనే గౌరవంను పొందిన తన భర్తతో జీవనం కొనసాగించ సాగిరి. ఖాదియాన్ పట్ల వారికి అమితమైన ప్రేమ కలదు. వారి భర్త మరణం తరువాత 36 సంవత్సరాలు ఎంతో సహనంతో, కృతజ్ఞతతో జీవితం గడిపిరి. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన దైవభీతి గలవారు, దేవుని ప్రాణకోటి పట్ల అమితమైన ప్రేమాభిమానాలు గలవారు, ఉత్తమురాలు . తమ గుమ్మం ముందుకు వచ్చిన ఏ బిచ్చగాడిని కూడ వారు వట్టి చేతులతో వెనుకకు పంపే వారు కాదు. వారి మరణంనకు ఒక సంవత్సరము ముందు వరకు కూడ రమజాన్ మాసపు ఉపవాసాలను పూర్తిగా పాటించేవారు. ఒకసారి కన్న అధికముగా వారు పవిత్ర ఖురాన్ పారాయణం చేసేవారు. వారి సంతానానికి కూడ క్రమం తప్పకుండా నమాజ్ సల్పుటకు, పవిత్ర ఖుర్‌ఆన్ పారాయణం చేయుటకు, ఖిలాఫత్ వ్యవస్థతో అనుబంధమును పెంచుకొనుటకు , వినయ విధేయతను పాటించుటకు ప్రోత్సహించేవారు. ఎంతో భక్తి శ్రద్ధలు గలవారు. ప్రార్ధనలు అధికముగా చేసేవారు. సహనంతో పాటు అల్లాహ్ తాలాపై పూర్తి నమ్మకంను కల్గి ఉండేవారు. తమ పిల్లల క్రమ శిక్షణకు ఎంతో పాటుపడేవారు. స్వాభిమానం గల, గౌరవం గల మహిళ. సత్య స్వప్నములు, దైవ స్వప్నములు పొందు భాగ్యము గలవారు. కేవలం ధార్మిక ప్రయోజనంనే దృష్టి యందుంచుకొని వారి పిల్లలందరి వివాహం చేసిరి. వారు వసియ్యత్ వ్యవస్థలో కూడ చేరినారు. వారు తమ జ్ఞాపకార్థం ముగ్గురు కుమార్తెలను, 5గురు కుమారులను విడిచి వెళ్లిరి. వారిలో ముగ్గురు కుమారులు జీవిత అంకితులు. ఒక కుమారుడు తాహిర్ అహ్మద్ చీమా గారు జామిఅ అహ్మదియ్యా ఖాదియాన్‌లో ఉపాధ్యానిగా సేవలందిస్తుండగా, మరొక కుమారుడు ముబారక్ అహ్మద్ చీమా ఊలియా కార్యలయములో సెక్రటేరిగా, మజ్లిస్ షూరా యొక్క సెక్రటరిగా కూడ సేవలందిస్తున్నారు. అల్లాహ్ తాలా కీ॥ శే॥ వారికి స్వర్గమును ప్రసాదించును గాకా! (ఆమీన్).

మూడవ జనాజా లాహోర్‌కు చెందిన రానా ముభారక్ అహ్మద్ గారిది. వీరు నవంబర్ 5, 2016 న 78 సం॥ వయస్సులో పరమపదించిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరి తండ్రి కీ॥శే॥ రానా ముహమ్మద్ యాకుబ్ గారు ఒక సత్య స్వప్నము ద్వారా అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. ఫలితముగా వారి వంశస్థులు వారిని వ్యతిరేకించసాగిరి. అందువలన వారు తమ గృహమును, ఆస్థులను వదులుకోవలసి వచ్చినది. . అ తరువాత వారి తల్లి గారు కూడ అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. రానా గారు బాల్యం నుండే జమాఅత్ కార్యకలపాలలో ఎంతో ఆసక్తితో పాల్గొనేవారు. బాల్యము నుండే వారిలో జమాఅత్ పట్ల, ఖిలాఫత్ పట్ల స్వచ్ఛత, విధేయత ఉండేది. 1967 నుండి జమాఅత్ సేవ కార్యక్రమాలు ప్రారంభించి జీవితపు చివరి క్షణము వరకు కొనసాగించిరి. వీరికి లాహోర్ మరియు బహోల్‌పూర్ యువకుల నాయకుడిగా (ఖాయిద్‌గా) సేవలందించే భాగ్యముతో పాటు సుమారు 30 సంవత్సరాల వరకు లాహోర్‌లోని అల్లామా ఎక్బాల్ పట్టణమునకు సదరుగా బాధ్యతలు చేపట్టే అవకాశం లభించినది. అంతేగాకా జిల్లా లాహోర్ స్థాయిలో సెక్రటరి మాల్, సెక్రటరి వఖ్ఫే జదీద్, సెక్రటరి తహరీకే జదీద్‌గా బాధ్యతలు చేపట్టే అవకాశం లభించినది. పదవి విరమణ తరువాత వారు తమను జమాఅత్ సేవకు అంకితము చేసుకొనిరి. ఫలితముగా అల్ ఫజల్ యొక్క ప్రతినిధిగా కూడ సేవలందించే భాగ్యమును పొందిరి. ఎంతో మృధు స్వభావికులు. దుఆలు చేసేవారు. క్రమం తప్పకుండా నమాజ్‌లు సల్పేవారు. ఖిలాఫత్ పట్ల ఎంతో అభిమానంను కల్గి యుండేవారు. ఉత్తములు. అల్‌ఫజల్‌లో వ్యాసాలు కూడ వ్రాసేవారు. వారి వ్యాసాలు ఎంతో ప్రయోజకరంగా ఉండేవి. వీరు పాకిస్తాన్‌లో ఉన్నంత కాలం అక్కడి పరిస్థితులు, ఎవరైన అనారోగ్యమునకు గురి అయినచో అందరి కన్న ముందుగా వీరే నాకు సమాచారం అందించేవారు. అహ్మదీయులందరి కోసం చాలా దుఆలు చేసేవారు. వారు తమ జ్ఞాపకార్థం వారి శ్రీమతితో పాటు ఒక కుమార్తె, ముగ్గురు కుమారులు అనేక మంది మనుమలు, మనుమరాలను వీడినారు. అందరు ఇక్కడే ఉన్నారు. అల్లాహ్ తాలా వారి స్థాయిని పెంచు గాకా!. (ఆమీన్)

అదే విధముగా అమరుని స్థాయిని కూడ అల్లాహ్ తాలా పెంచును గాకా!. వారి పిల్లలను సంరక్షించును గాకా!. అల్లాహ్ తాలా అనుగ్రహంతో వారి పిల్లలందరు సిరియా నుండి కెనడాకు క్షేమముగా చేరుకున్నారు. అల్లాహ్ అక్కడి పరిస్థితుల నుండి కూడ వారిని కాపాడు గాకా!. అమరుడు ఏ లక్ష్యము కోసం అహ్మదియ్యత్‌ను స్వీకరించాడో ఆ లక్ష్యము వారి పిల్లల ద్వారా పూర్తి చేయు గాకా! (ఆమీన్).

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ. لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ. ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ

(అల్‌హాఖ్ఖహ్:45-47) అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము.

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్ది మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

### "అల్లాహ్ ప్రమాణము"

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027
HYDERABAD, TELANGANA.

**EDITOR**
SYED RASOOL NIYAZ
**SUB EDITOR:** MOHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail :badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
:www.alislam.org

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019 Vol.2. Thursday 5-12 JAN 2017 Issue No.1-2

**MANAGER**
NAWAB AHMAD
Tel : (+91)-1872-224757
Mobile. : (+91) 94170-20616
e-mail :managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-


**ఒకవేళ మీకు వ్యతిరేకముగా మీరే సాక్ష్యము చెప్పకోవలసి వచ్చినను, వెనుకడుగు వేయరాదని పవిత్ర ఖుర్ఆన్ బోధిస్తున్నది. కావున ఈ బోధనలపై ఆచరించినచో ఈ సమస్యలన్నింటికి పరిష్కారం లభించును. అలా కానిచో ప్రపంచపు ఏ చట్టము కూడ ఈ సమస్యకు పరిష్కారము చూపలేదు.**

కెనడా పర్యటణ సందర్భములో గ్లోబల్ టెలివిజన్ చానల్ ప్రతినిధి ఇంటర్వ్యూకు సమాధానం ఇస్తూ హుజూర్ అన్వర్ గారు 6/10/2016

జర్నలిస్ట్: నిరుద్యోగులకు ఆర్థిక సహాయంను అందించడమే కాకుండా, ఇస్లాం బోధనలలో జీహాద్‌ను ప్రేరేపించు బోధనలు ఉన్నట్లు కొందరు వాగ్ధానము చేయుచున్నారు. అందువలనే హింసావాదులు పెరుగుచున్నారని మీరు భావిస్తున్నారా?.

హుజూర్: 2008 నాటి ఆర్థిక సంక్షోభం తరువాతనే ఈ హింసావాదము అధికమైనది. అంతేగాకా నేను ముందుగానే తెల్పినట్లు కొన్ని ముస్లిం దేశాలు సమన్యాయమును అనుసరించలేదు. ఆ అన్యాయము వలనే మీ హక్కులు హరించివేస్తున్నారని కొందరు కావాలనే ప్రజలను ప్రభుత్వాలకు వ్యతిరేకముగా రెచ్చగొట్టారు. వాస్తవానికి ముందు నుండే ఆవేశంతో, బాధతో ఉన్న ప్రజలను హింసావాదులు చిత్రించాలనే పన్నాగం తోనే కొన్ని సంఘాలు ప్రయత్నాలు కొనసాగించాయి. ఆ ప్రయత్నాలను కేవలం ముస్లిం దేశాలలోనే గాకుండా యూరప్, అమెరికా వంటి దేశాలలో కూడ కొనసాగించారు. ఫలితముగా పరిస్థితులు ఎంత దుర్బర్లంగా మారినవనగా బాధతో, ఆవేశంతో, అశాంతితో, నిరాశతో ఉన్న వారందరు జీహాద్ చేయాలని నిశ్చయించుకున్నారు. ఈ వ్యవహారము లన్నింటికి వ్రాత పూర్వక ఆధారములు గలవు. ఫ్రాన్స్‌కు చెందిన ఒక పాత్రికేయుడు నాకు ఇలా తెల్పినాడు. నేను కొన్ని ఉగ్ర సంస్థలకు చెందిన వారిని లేదా ఐ.ఎస్.ఐ.ఎస్ కు సహకరిస్తున్న వారిని, మీరు ప్రజలను ఇంత కౄరముగా చిత్రహింసలకు గురి చేయుచున్నారు, ఇలా చేయమని పవిత్ర ఖురాన్‌లో ఎక్కడ లేదు కదా!. ఇది పవిత్ర ఖుర్ఆన్ బోధనలకు విరుద్ధమైనది కదా అని నేను ప్రశ్నించగా, వారిలో అధికులు పవిత్ర ఖుర్ఆన్‌లో గల బోధనల గూర్చి, ఇస్లాం ధర్మ శాసనము గూర్చి మాకు అంతగా ఏమి తెలియదు. మా పై అధికారి మాకు ఏ విధమైన ఆదేశములు ఇచ్చునో అనగా ప్రజల తలలు నరుకుము, లేదా కౄరముగా హింసించుము మొ॥నవి వాటినే మేము అనుసరించెదము అని వారు సమాధానం ఇచ్చిరి. మరల ఆ ఫ్రాన్స్ పాత్రికేయుడు వారిలో అధికులకు ఇస్లాం అంటే ఏమిటో తెలియదు. వారు ఎంతో ఆక్రోశం గల వారు. వారి అధికారులు, ఉగ్రవాద చర్యలకు పాల్పడేవారు, దేశ ద్రోహం తలపెట్టు వారందరు తమ తమ స్వార్థముల కోసం ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని కూడ తెల్పిరి. అంతేగాకా ఇస్లాం బలవంతపు మరణాలకు అనుమతి లేదు కదా?. మరి మీరు ఎందుకు మానవ బాంబులు ధరించి బలవంతపు మరణాలకు పాల్పడుచున్నారని ప్రశ్నించగా అనుమతి లేకుండ వచ్చును. కాని మాకు అవన్నియు ఏమి తెలియదు. మా పై అధికారుల ఆజ్ఞను మేము పాటిస్తుంటామని సమాధానం ఇచ్చినట్లు, వారిలో కొద్ది మందికే ఇస్లాంను గూర్చి కొంత విజ్ఞానం గలదని, ఇలాంటి చర్యలకు అనుమతి లేదని మాకు తెలుసు కాని ఎవరైన ఈ చర్యలకు పాల్పడినచో మేము వారిని అడ్డుకోము. మా విషయంలో మాత్రం ఇకపై మేము ఇలాంటి చర్యలకు పాల్పడమని సమాధానం ఇచ్చినట్లు ఆ పాత్రికేయుడు నాకు తెలిపెను.

హుజూర్ గారిట్లు తెల్పిరి: ఈ విషయంలో వారు అయోమయంలో పడినట్లు మీరు గ్రహించవచ్చును. ఒకటి ఒకటి రెండని కూడ స్పష్టముగా అనలేరు. ఇది వారి అయోమయ పరిస్థితి.

హుజూర్ గారిట్లు తెల్పిరి: పాశ్చాత్య దేశాలు కూడ ఈ విషయంలో అగ్నికి ఆజ్యం పోషినట్లుగానే వ్యవహరిస్తున్నాయి. ఎందుకనగా వారికి ఆయుధాలను, మందు గుండు సామాగ్రిని అందిస్తున్నాయి.

జర్నలిస్ట్: పాశ్చాత్య దేశాలు ఉగ్రవాదులు ఆయుధాలు కొనుగోలు చేయుటకు సహకరిస్తున్నాయని మీరు భావిస్తున్నారా?.

హుజూర్: అగ్ర రాజ్యాలు ఎన్నో ఈ విధానాన్ని అనుసరిస్తున్నాయి. ఎన్నో దేశాలు హింసా వాదులకు సహకరిస్తున్నాయి. ఐ.ఎస్. ఐ.ఎస్ నేటి వరకు ఏ విధముగా ఉన్నదో మీరు ఆలోచించుకోవచ్చును. పెట్రోల్ అమ్మకాలు జరిపి కొన్ని కోట్ల డాలర్లను జమా చేసుకొంటుంది. వారి బ్యాంక్‌ల ద్వారానే ఆర్థిక లావా దేవీలు కొనసాగుచున్నాయి. ఒకవేళ మీరు రష్యా, ఇరాన్ వంటి దేశాలపై ఆంక్షలు విధించినచో వారి ఆర్థిక వ్యవస్థ మొత్తము చిన్నాభిన్నమవుతుంది. మరి అగ్ర రాజ్యాలు ఈ ఉగ్ర వాద సంస్థలపై ఎందుకు ఆంక్షలు విధించడం లేదు?. ఎందుకు ఈ సమస్యను అంతం చేయడం లేదు?.

జర్నలిస్ట్: మీకు సమయం అమూల్యమైనదని నాకు తెలుసు. కావున చివరిగా నేను మిమ్ములను ఒక క్లిష్టమైన ప్రశ్న అడుగెదను. కెనడా ప్రజలు ఇస్లాంను గూర్చి ఏ అంశంను అర్థం చేసుకోలేక పోవుచున్నారు. ఏ అంశమును అర్థం చేసుకున్నచో ఈ సమస్యలన్నింటికి పరిష్కారము లభించును?.

హుజూర్: మీరు ఎన్నో విధాలుగా ఈ సమస్యను అంతం చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఈ సమస్యను అంతం చేయుటకు ప్రభుత్వాలు కూడ ఎన్నో ప్రణాళికలను రూపొందించి వాటికి చట్ట భద్రత కల్పిస్తుంది. అగ్ర రాజ్యాలు కూడా దీర్ఘముగా ఆలోచిస్తున్నాయి. వారు నిజముగా దీర్ఘాలోచనలో ఉన్నందునే ఐ.ఎస్.ఐ.ఎస్ ను నియత్రించుటకు ప్రయత్నిస్తున్నాయి లేదా ప్రయత్నించుటకు చర్యలు తీసుకొంటున్నాయి. కాని వారు ఆ ఉగ్ర సంస్థలను అంతం చేయుటకు గతంలో ప్రయత్నించినట్లుగా ప్రయత్నించడం లేదు.

మీ మరో ప్రశ్న ఏమిటనగా ఇస్లాం ఈ సమస్యను ఏవిధముగా పరిశీలించును?. అందుకు సమాధానం ఏమిటనగా, మీరు ప్రాపంచిక పరంగా చేయవలసిన ప్రయత్నాలన్ని చేసారు. మీరు చేయని ప్రయత్నం ఇస్లాం బోధనల ద్వారా ఈ సమస్యకు పరిష్కారం అన్వేషించడం. ఆ స్వచ్ఛమైన బోధనలు స్వచ్ఛమైన ముస్లింలోనే కనిపించును. అహ్మదీయులమైన మేము స్వచ్ఛమైన ముస్లింలము. కావున మేము తెల్పునది ఏమనగా సంపూర్ణ న్యాయము ఆచరణలోకి వచ్చినప్పడు, ప్రభుత్వాలు తమ స్వార్థాలను వీడినప్పడు, అదే విధముగా కొన్ని అరబ్ దేశాలలో ప్రకృతి సిద్ధమైన సహజ వనరులు గలవు. వారు కూడ సమానత్వమును, న్యాయమును అనుసరించినప్పడు ఈ సమస్యకు పూర్తి పరిష్కారము లభించును.

హుజూర్ మరల తెల్పిరి: అరబ్ డాలర్ల విలువ చేసే ఆయుధాలను, మందు సామాగ్రిని అరబ్ దేశాలకు విక్రయించే విషయం మీకు తెలిసే ఉంటుంది. ప్రశ్న ఏమిటంటే అలా ఎందుకు?. యమన్‌కు వ్యతిరేకముగా యుద్ధాలు చేయుటకు కాదా?. కాని అగ్ర రాజ్యాలు మాత్రము మేము నిస్వార్థముగా వ్యాపారము చేసుకొనుచున్నామని, ఆయా దేశాలు వాటిని ఏ విధముగా ఉపయోగించుకున్న మాకు సంబంధము లేదు. అవి అమయాకులను అంతమొందించడానికే ఉపయోగించినను, పేద దేశాలపై యుద్ధాలు చేయుటకు ఉపయోగించినను. ఎక్కడ ఉపయోగించినను మాకు ఎలాంటి సంబంధముల లేదని ప్రకటిస్తున్నాయి. దీని అర్థం నిస్వార్థత అనేది వారిలో లేదు. సంపూర్ణ న్యాయమును అనుసరించుము, ఒకవేళ మీకు వ్యతిరేకముగా మీరే సాక్ష్యము చెప్పకోవలసి వచ్చినను, మీ తల్లి దండ్రులకు వ్యతిరేకముగా గాని, మీ సమీప బందువులకు వ్యతిరేకముగా గాని వెనుకడుగు వేయరాదని పవిత్ర ఖుర్ఆన్ బోధిస్తున్నది. ఒకవేళ ఈ బోధనలపై ఆచరించడం ప్రారంబించినచో ఈ సమస్యలన్నింటికి పరిష్కారం లభించును. ఒకవేళ అలా ఆచరించనిచో ప్రపంచపు ఏ చట్టము కూడ ఈ సమస్యకు పరిష్కారము చూపలేదు.






Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz